

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

కాకినాడ జిల్లా
కోనసీమ జిల్లా
తూర్పు గోదావరి జిల్లా
అల్లూరి సీతారామరాజు జిల్లా

మంగళవారం,7 అక్టోబర్ 2025

8 పేజీలు


# నిరుపేదల జీవితాల్లో చిరునవ్వులు నింపడమే లక్ష్యం









**- సేవే పరమావధిగా సత్యం వాసంశెట్టి ఫౌండేషన్**

**- ఏడు కుటుంబాలకు బడ్డీ కొట్లు అందజేసిన మంత్రి సుభాష్**

**రామచంద్రపురం,మేజర్‌న్యూస్ :**

నిరుపేదల జీవితాల్లో చిరునవ్వులు నింపేలా సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ విశేష కృషి చేస్తోంది. ఎలాంటి జీవన ఉపాధి లేని కుటుంబాలకు ఆసరాగా నిలుస్తూ అండగా నిలుస్తుంది. ఏడు కుటుంబాలకు చిరు వ్యాపారాలు నిర్వహించుకు నేందుకుగాను సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ తయారు చేయించిన బడ్డీ కొట్లను రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యంచేతుల మీదుగా సోమవారం అందజేసి, షాపులను ప్రారంభించారు. రామచంద్రపురంలో పేద కుటుంబాలకు చెందిన ఎండమడల రాము, వై.మల్లేశ్వరి, దార్ల దేవనాదం, కె.ప్రభాకరరావు, అహ్మద్ అలీషా,జి.కనక రామకృష్ణ, దుర్గాదేరా కృష్ణ ప్రసాద్ తదితర కుటుంబాలకు ఈబడ్డీ కొట్లు అందజేశారు. పట్టణంలో చిరు వ్యాపారానికి అనువుగా ఉన్న స్థలాలను ఎంపిక చేసి ఇవ్వడం పట్ల లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ ప్రజల సంతోషమే పాలకుల లక్ష్యం కావాలన్నారు. సమాజంలో పేదరిక నిర్మూలన కోసం కూటమి ప్రభుత్వం పి4కార్యక్రమాన్ని అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా సంపన్నులైనవారు పేద కుటుంబాలను దత్తత తీసుకొని వారికి ఆర్థిక తోడ్పాటు అందించటమే లక్ష్యంగా కృషి జరుగుతుందన్నారు. ఈ కోవలోనే సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ కూడా పేద

- తరువాయి 2లో..

# 'రంగరాయ'లో సూపర్ స్పెషాలిటీ బ్లాక్ ఏర్పాటుకు చర్యలు

**- కాకినాడ ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ వెల్లడి**



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే ఎంతో ప్రాముఖ్యత ఉన్న కాకినాడ రంగరాయ మెడికల్ కాలేజీలో సూపర్ స్పెషాలిటీ బ్లాక్ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు కాకినాడ ఎంపీతంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ తెలిపారు.సోమవారం ఆయన మాట్లాడుతూ గత పార్లమెంట్ సమావేశాల్లో కాకినాడ జిజిహెచ్ ను ప్రధానమంత్రి స్వస్థ్య సురక్ష యోజన (పిఎంఎస్ఎస్‌వై) పథకంలో చేర్చి అభివృద్ధి చేయాలని కోరగా, ఈ పథకం ద్వారా కేవలం ప్రభుత్వ మెడికల్ కాలేజీలో అభివృద్ధి పనులు మాత్రమే ఆర్థిక సహాయం అందజేస్తామని కేంద్రం స్పష్టం చేసిందన్నారు,దీనికనుగుణంగా కాకినాడ రంగరాయ మెడికల్ కాలేజీని పిఎంఎస్ఎస్‌వై పథకంలో చేర్చి 330 పడకల సూపర్ స్పెషాలిటీ బ్లాక్ ఏర్పాటు చేసేందుకు చర్యలుతీసుకోవాలని

- తరువాయి 2లో..

# జీఎస్టీ 2.0పై అందరూ అవగాహన పెంచుకోవాలి

- రాష్ట్రానికి 8వేల కోట్ల ఆదాయం తగ్గుతున్నా ఆ మేరకు ప్రజలు లాభపడతారనే ఆనందం ఉంది
- స్వదేశీ ఉత్పత్తులు పెరిగినప్పుడే దేశ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుంది
- రావులపాలెంలో జరిగిన జీఎస్టీ 2.0 అవగాహన సభలో ఎమ్మెల్యే బండారు సత్యనందరావు



**రావులపాలెం,మేజర్‌న్యూస్ :** జీఎస్టీ 2.0పై అందరూ అవగాహన పెంచుకోవాలనికొత్తపేట ఎమ్మెల్యేబండారుసత్యానందరావు వ్యాఖ్యానించారు. రావులపాలెం వేమన రెడ్డి కళ్యాణ మండపంలో ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జీఎస్టీ 2.0 అవగాహన సదస్సులో ఆయన జె.సి నిశాంతి,ఆర్డీవో శ్రీకర్ తదితరులతో కల్సి

- తరువాయి 2లో..



# జిల్లా స్థాయిలో 149 అర్జీలు స్వీకరణ

**-కలెక్టర్ కీర్తి చేకూరి**

**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :** మండల,డివిజన్‌స్థాయిలో పరిష్కరించ గల సమస్యలను జిల్లా స్థాయి గ్రీవెన్స్ కార్యక్రమానికి రాకుండా స్థానిక స్థాయిలోనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ శ్రీమతి కీర్తి చేకూరి అధికారులను ఆదేశించారు. తహసిల్దార్, ఎంపీడీవో లు వ్యక్తిగత బాధ్యత వహించాలని స్పష్టం చేశారు. ఇకపై అంశాల వారిగా అర్జీలుపై మండలాలు వారిగా విశ్లేషణ చేయడం జరుగుతుందని తెలియ చేశారు.ప్రజల్లో సమస్య పరిష్కారం విషయంలో సానుకూల దృక్పథం కలిగి ఉండాలని కలెక్టర్

- తరువాయి 2లో..

# అంతర్వేది పల్లిపాలెం హార్బర్ నిర్వహణను ఆర్ఆర్ ఏజెన్సీకి ఫైనలైజ్

**- జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్**



**అమలాపురం,మేజర్‌న్యూస్ :** అంతర్వేది పల్లిపాలెం హార్బర్ నిర్వహణను ఆర్ఆర్ ఏజెన్సీకి ఫైనలైజ్ చేస్తూ రాబోయేనవంబర్ నుండి అప్పగించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ వెల్లడించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌నందు రాజోలు శాసన సభ్యులు దేవ వరప్రసాద్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించి హార్బర్ అభివృద్ధి గురించి జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సుమారు 26లక్షలతో వివిధ పనులకు అంచనాలు రూపొందించడం జరిగిందని ఈపనులు నవంబర్ లోపు పూర్తి చేసి నవంబర్ నుండి నిర్వహణను ఆర్ఆర్ ఏజెన్సీకి అప్పగించడం జరుగుతుందన్నారు. భద్రతాచర్యలు పటిష్టంగా చేపట్టాలని ఆర్డబ్ల్యూఎస్ విభాగం జలజీవన్ మిషన్ ద్వారా హార్బర్ అవసరాల నిమిత్తం

- తరువాయి 2లో..

# నిరుపేదల జీవితాల్లో చిరునవ్వులు నింపడమే లక్ష్యం





మొదటిపేజీ తరువాయి

ప్రజలకు విద్య, వైద్యం, ఉపాధి, మహిళల ఉపాధికి ఊతం ఇస్తూ పలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారన్నారు. సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ సేవే సత్యం సేవే నిత్యం అనే నినాదంతో రామచంద్రపురం నియోజవర్గంలోని నిరుపేద కుటుంబాలకు బాసటగా నిలుస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయం, మంత్రి సుభాష్ సహకారంతో పలు సామాజిక సేవా కార్యక్రమాలు నిరంతర ప్రక్రియగా కొనసాగిస్తున్నామన్నారు. తమ కుటుంబాలకు అండగా నిలబడి చిరువ్యాపారాలు నిర్వహించుకుని కుటుంబ పోషణకు మార్గం చూపించిన సత్యం వాసంశెట్టి ఫౌండేషన్‌కు, మంత్రి సుభాష్ కు బడ్డీ కొట్లు పొందినవారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత రాయ్, పట్టణ అధ్యక్షులు ఉండవిల్లి శివ, పలువురు కూటమి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బాణాసంచా తయారీ కేంద్రాలను పరిశీలించిన అధికారులు



**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** రానున్న దీపావళిని పురస్కరించుకొని బాణాసంచా తయారు చేసే నిర్వాహకులకు తగిన సూచనలు సూచించిన జగ్గంపేట సిఐ వై ఆర్ కె శ్రీనివాస్. కాకినాడ జిల్లా, జగ్గంపేట, గండేపల్లి, కిర్లంపూడి మండలాలలో తయారుచేసి బాలాసంచా కేంద్రాలను జగ్గంపేట సి ఐ వై ఆర్ కె శ్రీనివాస్, జగ్గంపేట ఎమ్మార్వో రమేష్, జగ్గంపేట అగ్నిమాపక అధికారి రత్నాకర్ కలిసి పరిశీలించారు. బాణాసంచా తయారు చేసే కేంద్రాలలో నీళ్లు, ఇసుక, ఆక్సిజన్ సిలిండర్లు, లైసెన్సులను పరిశీలించి నిర్వాహకులలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు.

స్వయంగా సిఐ వై ఆర్ కె శ్రీనివాస్ నీళ్ల పైపులను, ఆక్సిజన్ సిలిండర్లను దగ్గరుండి ఈ విధంగా పనిచేస్తున్నాయో తనిఖీ చేశారు తయారీ విధానంలో మైనర్లను ఉపయోగించరాదని తయారీదారులకు తెలిపారు. బాణాసంచా తయారీలో అనుభవం కలిగిన పని వాళ్ళను మాత్రమే పనికి ఉపయోగించుకోవాలని సూచించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఆయా మండలాల్లో ఎవరైనా అనధికారికంగా బాణాసంచా తయారు చేస్తే తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనుమతులు లేకుండా ఎవరు బాణాసంచా తయారు చేయవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది, అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.

# అంతర్వేది పల్లిపాలెం హార్బర్ నిర్వహణను ఆర్ఆర్ ఏజెన్సీకి ఫైనలైజ్

మొదటిపేజీ తరువాయి

వాటర్ ట్యాంకును నిర్మించాలనిఉపాధి హామీ అనుసంధానంతో అప్రోచ్ రోడ్డును విద్యుత్ సరఫరాను ఏపీ ఈపీడీసీఎల్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఒప్పందపు పత్రాలపై ఆర్డీఓ మత్స్యశాఖ సంతకాలు చేయాలని ఆయన ఆదేశించారు. హార్బర్ నిర్వహణ ద్వారా అంతర్వేది ప్రాంతంలో మత్స్యకారులజీవనోపాదులను మెరుగుపరచాలని జిల్లా కలెక్టర్ వివిధ శాఖల అధికారులను ఆదేశించారు. పొదలు తొలగింపు నిఘా నిమిత్తం సీసీ కెమెరాలు ఏర్పాటు పూర్తి స్థాయి వసతుల కల్పన కల్పించి సమర్థవంతంగా నిర్వహణ చేపట్టి స్థానిక సముద్ర తీర మత్స్యకారుల జీవన ప్రమాణాలను మెరుగుపరచాలని అధి కారులను శాసనసభ్యులు వరప్రసాద్ కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ నిశాంతి, జిల్లా ఎస్పీ రాహుల్ మీనా, ఆర్ ఆర్ ఏజెన్సీ ప్రతినిధులు ఆర్డీవో కే.మాధవి, జిల్లా మత్స్యశాఖ అధికారి పి.వి.శ్రీనివాసరావు, ఆర్డబ్ల్యుఎస్ ఎస్పీ ఏవీఎస్ రామన్, ట్రాన్స్కో ఎస్పీ బి.రాజకుమారి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయిలో 149 అర్జీలు స్వీకరణ

మొదటిపేజీ తరువాయి

కీర్తి స్పష్టం చేశారు. సోమవారం బొమ్మూరు కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (గ్రీవెన్స్) కార్యక్రమంలో కలెక్టర్ శ్రీమతి కీర్తి చేకూరి,జాయింట్‌కలెక్టర్ వై.మేఘస్వరూప్,డిఆర్ఓ టి. సీతారామమూర్తి ప్రజల నుంచి నేరుగా అర్జీలను స్వీకరించారు.

**గ్రీవెన్స్ కార్యక్రమం అనంతరం కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ –** మండల,డివిజన్‌స్థాయిలోనే పరిష్కారంకావలసిన సమస్యలు జిల్లాస్థాయి గ్రీవెన్స్ కార్యక్రమానికి రావడం పట్ల అసంతృప్తి వ్యక్తంచేశారు. క్షేత్ర స్థాయిలో అధికారులు ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించేలా చురుకైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజల్లో అవగాహన కల్పించడం ద్వారా ప్రజలు మీ వద్దకే రావడం జరుగుతుందని తెలియ చేశారు. జిల్లా స్థాయిలో వస్తున్న అర్జీలలో 90 శాతం మండల స్థాయి లోనే పరిష్కారం లభిస్తుందని స్పష్టంచేశారు.రెవెన్యూ,సర్వే, పంచాయతీ రాజ్ శాఖలకు సంబంధించిన అర్జీలు అధికంగా వస్తున్నాయని పేర్కొంటూ,ఈశాఖలు తమ పనితీరును మెరుగుపరచుకోవాలని కలెక్టర్ కీర్తి చేకూరి సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ఐ.వి.ఆర్.ఎస్. కాల్స్ ద్వారా ప్రజల అభిప్రాయాలను తెలుసు కోవడం ఆమేరకు శాఖల పనితీరును పర్యవేక్షిస్తోందని వివరించారు. ఈ క్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేరుగా కలెక్టర్ల తో సమీక్ష నిర్వహించండం జరుగుతోందని వెల్లడించారు. గ్రామాల్లో రీ-సర్వే చేపడుతున్నప్పుడు సంబంధిత భూ యజమానులకు ముందస్తుగా సమాచారం ఇవ్వాలని, మ్యుటేషన్ దరఖాస్తులను సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. భూముల మ్యుటేషన్ తిరస్కరణకు గల కారణాలను స్పష్టంగా వివరించే 'స్పీకింగ్ ఆర్డర్' తప్పనిసరిగా ఇవ్వాలని తహసీల్దార్లకు సూచించారు. జీఎస్టీ సంస్కరణలతో వస్తువుల ధరలు తగ్గిన నేపథ్యంలో, అన్ని ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలలు, ఇంటర్మీడియట్ మరియు డిగ్రీ కళాశాలల్లో విద్యార్థులకు అవగాహన కల్పించే ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. మండల స్థాయిలో ఎంపీడీవోలు ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు.ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ వసతిగృహాలు మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్యాధికారులు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని, పిల్లలు వ్యాధుల బారిన పడకుండా ముందస్తు నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు.

జిల్లాలో ఉద్యానవన పంటలకు నత్తల సమస్య తలెత్తుతున్న నేపథ్యంలో, మండలాల వారీగా రైతుల వద్ద సర్వే నిర్వహించి నివేదిక సమర్పించాలని హార్టికల్చర్ అధికారులను ఆదేశించారు. సమస్య పరిష్కారం కోసం తగిన సూచనలు చేయాలన్నారు.

పాడి పశువులలో అంటురోగాలు ఎక్కడైనా తలెత్తిన పక్షంలో, బాధిత పశువులను వేరుగా ఉంచి రైతులకి అవగాహనా కల్పించడం, తక్షణ వైద్యం అందించాలని పశుసంవర్ధక శాఖ అధికారులను ఆదేశించారు.

# 'రంగరాయ'లో సూపర్ స్పెషాలిటీ బ్లాక్ ఏర్పాటుకు చర్యలు

మొదటిపేజీ తరువాయి

ఇటీవలకేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ మంత్రి జగత్ ప్రకాష్ నడ్డాని కలిసి వినతిపత్రం అందించడం జరిగిందన్నారు. ఆర్ఎంసిలో ప్రతి యేటా 250 మంది ఎంబిబిఎస్, 203 మంది పీజీ, 10 మంది సూపర్ స్పెషాలిటీ నిపుణులు శిక్షణ పొందుతున్నారని తెలిపారు, అయితే ప్రత్యేకంగా సూపర్ స్పెషాలిటీ బ్లాకు లేకపోవడం వల్ల జనరల్ మెడిసిన్, సర్జరీ విభాగాలపై భారం పడుతుందన్నారు. కార్డియాలజీ, న్యూరో సర్జరీ, ఆంకాలజీ, ప్లాస్టిక్ సర్జరీ, గ్యాస్ట్రో ఎంట్రాలజీ మరియు క్రిటికల్ కేర్ విభాగాలతో కూడిన 330 పడకల సూపర్ స్పెషాలిటీ బ్లాక్ నిర్మాణం కోసం ఇప్పటికే ప్రతిపాదనలు సిద్ధం చేయడంతోపాటు కాకినాడ గవర్నమెంట్ ఐటిఐ ఆవరణలో 3.24 ఎకరాలు, కేన్సర్ సెంటర్‌కు 0.30 ఎకరాలు కేటాయించినట్లు కేంద్రమంత్రికి వివరించినట్లు తెలిపారు. ప్రతియేటా 8 లక్షలకు పైగా ఓపి, 71 వేలు ఐపీ కేసులు, 50 వేలకు పైగా సర్జరీలు జరుగుతున్న ఆసుపత్రికి అనుబంధంగా సూపర్ స్పెషాలిటీ బ్లాక్ నిర్మాణం జరిగితే ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల ప్రజలకు, గిరిజన ప్రాంతాలకు మెరుగైన వైద్య సేవలు అందించడంతో పాటు పీజీ సూపర్ స్పెషాలిటీ కోర్సులకు అర్హత లభిస్తుందని, త్వరితగతిన పిఎంఎస్ఎస్‌వై ద్వారా సూపర్ స్పెషాలిటీ బ్లాక్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కేంద్రమంత్రి జెపి నడ్డాను కోరగా సానుకూలంగా స్పందించినట్లు ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ తెలిపారు.

# జీఎస్టీ 2.0పై అందరూ అవగాహన పెంచుకోవాలి

మొదటిపేజీ తరువాయి

పాల్గొన్నారు. వ్యవసాయ ఉత్పత్తులు పాలు, పాలపదార్థాలు, కృషి ట్రాక్టర్లు తదితర వస్తువులపై గతానికి ఇప్పటికీ జీఎస్టీఎంత మేరకు తగ్గిందో ప్రదర్శన నిర్వహించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలనచేసిఅవగాహనా సదస్సును ప్రారంభించారు. సదస్సులో ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో రకరకాల పన్నులు ఉండేవని, రాష్ట్రానికి, రాష్ట్రానికి ఈపన్నుల వ్యవస్థ వేరువేరుగా ఉండేదని, దేశవ్యాప్త పన్ను సంస్కరణలలో భాగంగా వ్యాట్ వచ్చిందని, ఆపై దేశమంతా ఒకే పన్ను నినాదంతో జీఎస్టీ వచ్చిందని ఎమ్మెల్యే తెలిపారు. ప్రస్తుతం ఎన్డీఏ ప్రభుత్వం తీసుకువచ్చిన జీఎస్టీ 2.0 పేద, మధ్యతరగతి వర్గాలతో పాటు రాష్ట్ర ఆర్థికవ్యవస్థకు ఊపు రావడానికి దోహదపడుతుందని పేర్కొన్నారు. జీఎస్టీ 2.0 వల్ల రాష్ట్రానికి 8వేల కోట్ల ఆదాయం కోల్పోతున్నామని, అయితే ఆనందంగా ఆ ఆదాయాన్ని కోల్పోతున్నట్లు ఎమ్మెల్యే బండారు అన్నారు.ఆ ప్రయోజనాలు ప్రజలకు చేరాలనే సదుద్దేశంతో రాష్ట్రవ్యాప్తంగా వేలాది సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్వదేశీ ఉత్పత్తులు పెరిగినప్పుడే దేశ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి చెందుతుందని, ఉపాధి అవకాశాలు పెరుగుతాయని అన్నారు. గతంలో 5%, 8%, 12%, 18%, 28% వంటి ఐదు రకాల స్లాబులు ఉండేవని, ఇప్పుడు కేవలం 5%, 18% స్లాబులు మాత్రమే ఉన్నాయని తెలియజేశారు. 28% పన్ను అంటే వందకు 28 రూపాయలు పన్ను ఉండేదని, అత్యధిక శాతం ఉన్న 28% పన్ను పూర్తిగా తొలగించడం జరిగిందన్నారు. వ్యవసాయానికి సంబంధించి పాలు, పన్నీరు, డ్రిప్, బయో పెస్టిసైడ్స్, యంత్ర పరికరాలు వంటి వాటిపై పన్ను గణనీయంగా తగ్గిందని దానితో వాటి ధరలు భారీగా తగ్గాయని పేర్కొన్నారు. కృషి ట్రాక్టర్ మీద రూ.16,500 ధర తగ్గుతుందని తెలిపారు. టెలివిజన్ మీద రూ.3,500 నుంచి ఆ పైన ధరలు తగ్గుతున్నాయని తెలిపారు.

చిన్నకార్ల మీద రూ.70 వేల వరకూ ధరలు తగ్గుతున్నాయన్నారు. సెలూన్, బ్యూటీ ఇండస్ట్రీపై పన్నులు సైతం 5శాతానికి దిగివచ్చాయని తెలిపారు. సెలూన్లు, బ్యూటీపార్లర్లు, స్పాలు మొదలైనవాటిపై తగ్గిన పన్నుల వల్ల ఏడాదికి ఒక కుటుంబానికి రూ.8,500లు ఆదా అవుతుందన్నారు. మధ్యతరగతి కుటుంబీకుడు ఒక మోటారు సైకిల్ కొనుగోలు చేస్తే రూ.8 వేల వరకూ ధర తగ్గుతుందన్నారు. ఇలా ప్రతీ వస్తువు మీద ధరలు తగ్గి వినియోగదారులు లాభపడుతున్నారని తెలిపారు. ప్రతీ ఒక్కరూ జీఎస్టీ2.0పై అవగాహన పెంచుకోవాలనేదే ముఖ్యమంత్రి చంద్రబాబు ఉద్దేశ్యమని ఆయన వ్యాఖ్యానించారు. సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్ ఫలితాలు సామాన్యులకు చేరాలన్నారు. కార్యక్రమంలో జిల్లా హార్టికల్చర్ అధికారి రమణ, అసిస్టెంట్ జిఎస్టి కమిషనర్ సునీల్, వెటర్నరీ ఎడి ఉమామహేశ్వర రెడ్డి, ఆకుల రామకృష్ణ, గుత్తుల రాంబాబు, పాలూరి సత్యానందం మరియు అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రపంచ జూనియర్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ క్రీడలకు న్యాయ నిర్ణేతగా సాయిబాబు




**తొండంగి, మేజర్ న్యూస్ :** కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం తొండంగి మండలం సీతారామపురం గ్రామానికి చెందిన సువర్ణం సాయిబాబు (బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా నేషనల్ అంపైర్) అస్సాం రాష్ట్రం గౌహతి నగరంలో ఈ నెల 6వ తేది నుండి 19వ తేది వరకు జరగనున్న (ప్రపంచ జూనియర్ సుహందినాట కప్ మరియు ఐ లెవెల్ కప్ గౌహతి) ప్రపంచ జూనియర్ బ్యాడ్మింటన్ ఛాంపియన్షిప్ క్రీడా పోటీలకు న్యాయనిర్ణేత ఎంపికైనట్లు బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఢిల్లీ నుండి ఉత్తర్వులు అందాయని..

ఈ ప్రపంచం బ్యాడ్మింటన్ క్రీడా పోటీలలో ప్రపంచ నలుమూలల నుండి సుమారు 46 దేశాలకు చెందిన క్రీడాకారులు పాల్గొంటున్నట్లు సమాచారం. ఈ ప్రపంచ క్రీడా పోటీలకు సాయిబాబు ఎంపికైన సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బ్యాడ్మింటన్ అసోసియేషన్ సెక్రటరీ అంకమ్మచౌదరి, తూర్పుగోదావరి జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ సెక్రటరి బాలసుబ్రమణ్యం మరియు ఆంధ్రప్రదేశ్ బ్యాడ్మింటన్ టెక్నికల్ అసోసియేషన్ చైర్మన్ పి.రామకృష్ణయ్య, అధ్యక్షులు సంపతిరావు సూరిబాబు మరియు సెక్రటరి జిలానిబాష సాయిబాబుకి అభినందనలు తెలియజేశారు.

ఈ సందర్భంగా సాయిబాబు మాట్లాడుతూ ఎంతో ప్రతిష్టాత్మకంగా మన దేశం అస్సామ్ రాష్ట్రం గౌహతి నగరంలో నిర్వహిస్తున్న వరల్డ్ జూనియర్ బ్యాడ్మింటన్ ఛాంపియన్షిప్ క్రీడా పోటీలకు న్యాయనిర్ణేతగా ఎంపిక కావడం చాలా సంతోషంగా ఉంది అని, ఈ అవకాశం ఇచ్చిన బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా, ఆంధ్రప్రదేశ్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ మరియు జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ వారికి ధన్యవాదాలు తెలియజేశారు. మొట్టమొదటిసారిగా ఇంటర్నేషనల్ (వరల్డ్ జూనియర్ బ్యాడ్మింటన్ క్రీడలకు) క్రీడ పోటీలకు ఎంపిక కావడం చాలా సంతోషం అని, దీనిని నేను నా భవిష్యత్ అభివృద్ధికి వినియోగిం చుకోవడానికి ప్రయత్నం చేస్తానని తెలియచేశారు.

# గుండాల గ్రామానికి పరిహారం, పునరావాసం కల్పించాలి

**– తహసీల్దార్‌కి వినతి పత్రం అందజేసిన గుండాల గ్రామస్తులు**



**ఎటపాక, మేజర్ న్యూస్ :** అల్లూరి సీతారామ రాజు జిల్లా ఎటపాక మండలం గుండాల గ్రామంలో నివసిస్తున్న ప్రజలు గోదావరి వరదల కారణంగా ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా పోలవరం ప్రాజెక్టు నిర్మించిన నాటి నుంచి గోదావరి వరదలు తాకిడికి పంట పొలాలు, పశువులు, ఇళ్లు నీట మునిగి తీవ్రంగా నష్టపోతున్నారు. ప్రభుత్వాలు మారినా వారి తలరాతలు మారడం లేదు. సోమవారం గుండాల గ్రామ ప్రజలు ఎటపాక తహసీల్దార్ కారం సుబ్బారావుకు వినతి పత్రాన్ని అందజేసి, గోదావరి వరదల కారణంగా పడుతున్న ఇబ్బందులను తెలియజేసారు. గోదావరి వరద భద్రాచలం వద్ద 45అడుగులకు చేరుకోగానే గుండాల గ్రామం చుట్టూ నీరు చేరుతుంది అని, 45 అడుగులు దాటితే ప్రమాదపు అంచున గుండాల గ్రామం వుంటుంది అని, ఎటు వెళ్లలేని స్థితి గుండాల గ్రామ ప్రజలది అని, వరద నీరు ఎక్కువ అయితే గుండాల గ్రామ ప్రజలు గుండాల కాలనీ గ్రామాన్ని వదిలి వెళ్లాల్సిన పరిస్థితి అని, గుండాల గ్రామంలో నివసిస్తున్న గ్రామ ప్రజలకు ఎక్కడ సెంటు భూమి కూడా లేదని, వరదల సమయంలో దిక్కు దోచుకొని స్థితిలో ఉంటారని, కావున గుండాల గ్రామాన్ని 41.2 కంటూరులో కలిపి ఆర్ & ఆర్ ప్యాకేజి, పునరావాసం కల్పిస్తే తక్షణమే గ్రామాన్ని కాళీ చేసి వెళ్తామని, మా గోడును పై అధికారులకు తెలియజేసి, మా గ్రామాన్ని ఆదుకోవాలి అని వారు తహసీల్దార్‌ని కోరారు. ఆయన వెంటనే స్పందించి, ఇట్టి విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టిలో పెడతానని, ఆర్ & ఆర్ ప్యాకేజి, పునరావాసం వచ్చేలా కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. దాంతో గుండాల గ్రామ ప్రజలు ఎటపాక తహసీల్దార్‌కి ప్రత్యేక ధన్యవాదములు తెలియజేసారు.

# విలీన మండలాల సమస్యలు పరిష్కరించండి - పాయం వెంకయ్య



**చింతూరు, మేజర్ న్యూస్ :** విలీన మండలాలైన చింతూరు, ఎటపాక, కూనవరం, వి.ఆర్. పురం మండలాల్లో గత నాలుగు నెలలుగా తరచూ వస్తున్న గోదావరి వరదలకు అనేక ఇబ్బందులు పడ్డారని వారిని ఆదుకోవాల్సిందిగా భారతీయ జనతా పార్టీ డివిజన్ నాయకులు, మాజీ జిల్లా కార్యదర్శి పాయం వెంకయ్య, చింతూరు మండల మాజీ అధ్యక్షులు దాసరి వెంకటరమణారెడ్డి ఒక విజ్ఞాపన పత్రంలో ఐటీడీఏ పిఓకు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఆ వినతి పత్రంలో 4 మండలాల్లో వేసిన పంటలు మునిగిపోయి, చేయడానికి పని లేక, ఉపాధి అవకాశాలు లేక, వందరోజుల పని కూడా లేక, కొనడానికి అందుబాటులో నిత్యవసర వస్తువు లేక తీవ్ర ఇబ్బందులు పడ్డారని పేర్కొన్నారు. ప్రభుత్వం నుండి అందాల్సిన సహాయం నిత్యవసర వస్తువులు గాని, రొక్కం గాని, నేటికి అందలేదని అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రతి మండలాన్ని యూనిట్‌గా తీసుకొని ప్రతి కుటుంబానికి మూడు వేల రూపాయలు రొక్కం, నిత్యవసర వస్తువులు, బియ్యం ఇప్పించాలని కోరారు. అలాగే కేంద్ర ప్రభుత్వం విలీన మండలాల ఆదివాసి ప్రాంతాల అభివృద్ధికి అమలవుతున్న ఆదికర్మ యోగి పథకాన్ని గిరిజన ప్రాంతాల్లో విస్తృతంగా కళాజాతాల ద్వారా ప్రతి గ్రామంలో ప్రచారం చేసి ప్రజలను సక్రమంగా ఆదుకోవాలని కోరారు. అలాగే ఇటీవల పోలవరం భూమి నష్టపరిహారం పొందిన గిరిజన రైతులకు రక్షణగా ఇచ్చిన ఆర్డర్ కాపీని అమలు చేయవలసిందిగా కోరుతున్నామని పేర్కొన్నారు. ఈ మేరకు మండలాల తహసిల్దార్, పోలీస్ అధికారుల ద్వారా విస్తృత ప్రచారం చేయించి నిర్వాసిత గ్రామాల్లో భూమి ఆక్రమణకు ఎవరూ పాల్పడకుండా కఠిన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రత్తయ్య, రమణారావు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సత్యదేవుని హుండీల ఆదాయం రూ.1,48,77,755లు





**అన్నవరం, మేజర్ న్యూస్ :** కాకినాడ జిల్లా అన్నవరం ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో శుక్రవారం నాడు హుండీల ఆదాయాన్ని నిత్య కళ్యాణ మండపంలో, దేవస్థానం కార్య నిర్వహణ అధికారి వీర్ల సుబ్బారావు, చైర్మన్ ఐ.వి. రోహిత్ సమక్షంలో లెక్కించారు. ఈ లెక్కింపులో బంగారం 62 గ్రాముల, సిల్వర్ 345 గ్రాములు, యూఎస్ఏ డాలర్స్ 76, మలేషియా రిగ్గిట్ 1, సౌదీ సెంట్రల్ బ్యాంక్ రియల్స్ 6, సింగపూర్ డాలర్స్ 4, యూఏఈ దర్హంస్ 20, సింగపూర్ డాలర్స్ 4, కతార్ రియాల్స్ 1 మరియు రూ.1,48,77,755లు ఆదాయం వచ్చిందని దేవస్థానం అధికారులు తెలియజేశారు. ఈ లెక్కింపులో సేవకులు, దేవస్థానం సిబ్బంది, పురోహితులు, నాయి బ్రాహ్మణులు తదితరులు పాల్గొన్నారు.

## PUBLIC NOTICE

**IN THE COURT OF THE 3RD ADDL. DISTRICT JUDGE, KAKINADA**

**I.A. 934/2024 IN A.S.S.R. 3665/2024**

**Between :**

**Alli Krupavathi and others ...Appellants /D3 to 7**

**And**

**Jalligampala Veerraju and others .... Respondents**

**R-4. Kondapalli Suryavathi, W/o Veerabhadra Rao, 58 yrs, housewife, 1-122, Chandrampalem, Samalkot (M)**

**Hg. 10-10-2025**

The 4th respondent is hereby requested to take notice that the petitioner filed the above case against you also for condone delay of 69 days in filing appeal and summons were returned un-served as you intentionally awading to receive the summons. The above matter posted to 10-10-2025 at 10.20 A.M. for your appearance before the Hon'ble Court. If you failed to do so, the matter will decide exparte in your absence.

[by order of the Hon'ble Court]

A.V.Ch.S.S. MURTHY,
A.SATYAVATHI,
A.SIDHVI RAMANA KASHYAP,
ADVOCATES
67-3-13A, Kamsiveer Backside 2nd Street,
Ashok Nagar, KAKINADA - 3
Cell : 98483 38335

## తుని పురపాలక సంఘం

ఆర్.ఒ.సి. నెం: 388/2017/ఇ1 తేది. 06.10.2025

**'ఇ' ప్రొక్యూర్‌మెంట్ షార్ట్ టెండర్ నోటీసు**

తుని పురపాలక సంఘము నందు సాధారణ నిధులతో 3 పనులు చేపట్టి పూర్తి చేయుటకు 'ఇ' ప్రొక్యూర్‌మెంటు ప్లాట్‌ఫారంపై టెండరు ఆహ్వానించడమైనది. సదరు టెండరుకు సంబంధించిన ఇతర వివరములు ది.07-10-2025 ఉదయం గం.11.00 నుండి www.apeprocurement.gov.in వెబ్‌సైట్‌లో చూడగలరు.

సంప్రదించవలసిన చిరునామా : కమిషనరు, తుని మున్సిపాలిటీ.

ఫోన్ నెం : 9849905806, 9849919375, 08854-253506

e-mail : tunimunicipality@gmail.com

సం// ఎ.వెంకటరావు,
కమిషనరు,
తుని పురపాలక సంఘం

సూర్య www.suryaa.com

మీరు చందాదారులుగా చేరాలనుకుంటున్నారా..
సకాలంలో పేపరు అందడం లేదా...
సంప్రదించండి సెల్ : 9989800678

అతి తక్కువ ఖర్చుతో పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, ప్రారంభోత్సవం, శ్రద్ధాంజలి, పేరు మార్పు, లీగల్ ప్రకటనలకు, మీ కార్యక్రమాలకు సంబంధించిన వార్తలు ఏవైనా సరే సంప్రదించండి. సెల్ : 9032209779

# వంతెన నిర్మాణం కోసం ఎదురుచూపు






**– ఐటీడీఏ పివోను కలిసిన గిరిజనులు**

**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** ఏజెన్సీ ప్రాంతంలో అనేక కొండ వాగులపై వంతెనలు నిర్మాణం చేపట్టక పోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కుంటున్నారు. వర్షాలకు కొండవాగులు ఉప్పొంగి ప్రవహించడంతో ప్రజల కష్టాలు మరింత ఎక్కువయ్యాయి. దేవీపట్నం మండలం వెలగపల్లి, గుంపెనపల్లి గ్రామాల మధ్యలో సీతపల్లి పెద్ద కాలువపై వంతెన నిర్మించాలని గిరిజనులు దశాబ్దాల కాలం నుండి కోరుతున్నారు. వెలగపల్లి, గుంపెనపల్లి గ్రామాల మధ్య సీతపల్లి పెద్ద కాలువపై తక్షణమే బ్రిడ్జి నిర్మించాలని రంపచోడవరం ఐటీడీఏ పీవో స్మరన్ రాజ్ కు లక్ష్మీపురం గ్రామస్తులు వినతి పత్రాన్ని ఇచ్చామని ఏపీ ఆదివాసీ జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా లక్ష్మీపురం గ్రామస్తులు ఇరప పండు, మాజీ సర్పంచ్ కోసు లచ్చన్న దొర (అచ్చిబాబు) మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజుల్లా రంపచోడవరం నియోజకవర్గం పరిధిలోని దేవీపట్నం మండలం వి.రామన్నపాలెం గ్రామపంచాయతీ వెలగపల్లి గుంపెనపల్లి గ్రామాల మధ్యలో ఉన్న సీతపల్లి పెద్ద వాగుపై బ్రిడ్జి నిర్మించకపోవడంతో దేవీపట్నం మండలం డిఎన్ పాలెం, పాముగండి వి.రామన్న పాలెం, చొప్పకొండ, తున్నూరు గ్రామ పంచాయతీల పరిధిలోని సుమారు పదివేల మంది ప్రజలు దేవీపట్నం (ఇందుకూరుపేట) మండల కేంద్రానికి ఆఫీసుల పని నిమిత్తం వెళ్లాలంటే సుమారు 78 కిలోమీటర్లు ప్రయాణం చేసి వెళ్ళవలసి ఉంటుందన్నారు. మరోవైపు పోలవరం ప్రాజెక్టు నిర్మించడంతో సీతపల్లి వాగులో గర్భిణీ స్త్రీలు, చిన్నపిల్లలు, వృద్ధులు దాటాలంటే ప్రాణాలను పణంగా పెట్టి దాటవలసి ఉంటుంద న్నారు. గతంలో సీతపల్లి వాగు దాటే సమయంలో చాలామంది కొట్టుకుపోయి చనిపోయిన సందర్భాలు ఉన్నాయన్నారు. వెలగపల్లి గుంపెన పల్లి గ్రామాల మధ్యలో ఉన్న సీతపల్లి వాగుపై బ్రిడ్జి నిర్మించడం వలన 25 కిలోమీటర్లు దూరంలో ఉన్న దేవీపట్నం మండల కేంద్రం దగ్గర అవుతుందన్నారు. స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు కావస్తున్నా లక్ష్మీపురం – గుంపెనపల్లి గ్రామాల ప్రజలు అనారోగ్యానికి గురైతే డోలు మోతలు ద్వారా సీతపల్లి వాగు దాటవలసిందే తప్ప అంబులెన్స్ తమ గ్రామానికి వచ్చే పరిస్థితి లేదన్నారు. అయా గ్రామాలకు అధికారులు, ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు రావాలన్నా తప్పనిసరిగా వెలగపల్లి గుంపెనపల్లి గ్రామాల మధ్యలో ఉన్న సీతపల్లి వాగు దాటాల్సిందే అన్నారు. తమ గ్రామాలలో ఉన్న గర్భిణీ స్త్రీలు, చిన్నపిల్లలు, వృద్ధుల్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి వెలగపల్లి గుంపెనపల్లి గ్రామాల మధ్యలో ఉన్న సీతపల్లి పెద్ద వాగుపై తక్షణమే వంతెన నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. అలాగే లక్ష్మీపురం – కన్నారం గ్రామాల మధ్య ఉన్న ఐదు కిలోమీటర్ల రోడ్డుకు ఫారెస్ట్ అధికారులు క్లియరెన్స్ ఇచ్చి బీటీ రోడ్డు వేసేందుకు అనుమతులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో గిరిజన నాయకులు కోండ్ల చిన్న కొండారెడ్డి, లక్ష్మీపురం, గుంపెనపల్లి, వెలగపల్లి, పాముగండి గ్రామస్తులు పాల్గొన్నారు.

## గుంపెనపల్లి మోహన్‌కు 'ఉత్తమ పంచాయితీ సెక్రటరీ అవార్డు'



**చింతూరు,మేజర్‌న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు మండలంలోని మోతుగూడెం గ్రామపం చాయితీలో స్వచ్ ఆంధ్ర– స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం మంచిగా నిర్వహించినందుకు గ్రామ పంచాయతీ కార్యదర్శి గుంపెనపల్లి మోహన్‌కు ఉత్తమ పంచాయతీ సెక్రటరీగా అవార్డును జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్ జిల్లా కేంద్రమైన పాడేరులో సోమవారం ప్రశంసా పత్రం ప్రధానం చేశారు. మోతుగూడెం గ్రామ పంచాయితీ పరిధిలో అనేక పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా జిల్లా స్థాయిలో తమకు ఉత్తమ అవార్డు దక్కిందని పంచాయతీ కార్యదర్శి మోహన్ జిల్లా కలెక్టర్ ద్వారా అందుకోవటం జరిగిందని తెలిపారు. అవార్డు అందుకున్న మోహన్‌ను మోతుగూడెం గ్రామపంచాయితీ, చింతూరు మండల ప్రజలు, స్థానిక ఎండిఓ, సహచర ఉద్యోగులు ప్రశంసించి అభినందించారు.

## పిజిఆర్ఎస్‌లో వచ్చిన సమస్యలపై అధికారులతో కమిషనర్ భావన సమీక్ష



**కాకినాడ, మేజర్ న్యూస్ :** పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టమ్ (పిజిఆర్ఎస్)లో నమోదైన పిటిషన్‌లు తిరిగి రీ–ఓపెన్ కాకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ భావన అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం నగరపాలక సంస్థ కార్యాలయంలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థ కార్యక్రమంలో కమిషనర్ భావన స్వయంగా పాల్గొని ప్రజల నుండి నేరుగా అర్జీలను స్వీకరించారు. పిటిషన్‌లను నిర్ణీత సమయా నికల్లా పరిష్కరించాలని, అలసత్వం ప్రదర్శించిన అధికారులపై చర్యలు తప్పవని ఆమె స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మొత్తం 13 మంది తమ సమస్యలపై కార్పొరేషన్‌కు వచ్చి అర్జీలు సమర్పించగా, కమిషనర్ వాటిని స్వయంగా పరిశీలించి సంబంధిత అధికారులకు అందజేసి సత్వర చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.. అంతకు ముందు ఉదయం 9:30 గంటల నుండి 10:30 గంటల వరకు నిర్వహించిన డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమంలో ముగ్గురు ఫోన్ ద్వారా తమ సమస్యలను తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ కె.టీ. సుధాకర్, ఎస్ఈ వెంకట్రావు, మేనేజర్ సీతారాం, శానిటేషన్ సూపర్వైజర్ రాంబాబు, డీసీపీ కృష్ణారావు, అకౌంటెంట్ రామశాస్త్రి, ఏఈలు, డీఈలు పాల్గొన్నారు.

# వెంకన్న అన్నదాన పథకానికి విరాళాలు



ఆత్రేయపురం, మేజర్ న్యూస్ : కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వర స్వామివారి నిత్య అన్నదాన పథకానికి పాలకొల్లుకు చెందిన జద్దు భోజ రాజశేఖర్,గంగభవాని దంపతులు రూ. 50,116లు; సామర్లకోటకు చెందిన దేవల్ల రామకృష్ణ చౌదరి, భువనేశ్వరి దంపతులు రూ. 25,116లు విరాళంగా అందించారు.

వీరికి ఆలయ అర్చకులు ఆశీర్వచనం చేసి శేష వస్త్రములతో సత్కరించారు. దాతలకు ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు స్వామివారి చిత్రపటం అందించారు.

# అర్జీలకు సత్వర పరిష్కారం చూపాలి



కాకినాడ, మేజర్ న్యూస్ : ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమంలో అందిన అర్జీలకు సత్వర పరిష్కారం చూపాలని జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా అధికారులను ఆదేశించారు. జిల్లా స్థాయి పీజీఆర్ఎస్ కార్యక్రమం సోమవారం కాకినాడ కలెక్టరేట్ వివేకానంద హాలులో జరిగింది. ఈ కార్యక్రమంలో జేసీ రాహుల్ మీనా, జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు, హౌసింగ్ పీడీ ఎన్వీవీ సత్యనారాయణ, కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి అడ్మినిస్ట్రేటివ్ అధికారి శ్రీధర్, బీసీ కార్పొరేషన్ ఈడీ ఎ.శ్రీనివాసు, సీపీవో పీ.త్రినాథ్, ఇతర అధికారులతో కలిసి హాజరై కాకినాడ చుట్టుపక్కల నుంచి వచ్చిన ప్రజల నుంచి దరఖాస్తులను, అర్జీలను స్వీకరించారు. ఈ అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ వాటిపై సత్వరం సమగ్రమైన విచారణ చేపట్టి తగిన పరిష్కారం అందించాలని అధికారులను ఆదేశించారు. బియ్యం కార్డు మంజూరు, కార్డు లలోని పేర్లు మార్పులు చేర్పులు, పింఛన్లు, ఉద్యోగ ఉపాధి అవకాశాలు, ఇళ్ల స్థలాలు, భూమి వివరాలు ఆన్ లైన్లో నమోదు, రీ సర్వే, ఆక్రమణలు తొలగింపు, డ్రైన్, కాలువల్లో పూడిక తొలగింపు, పారిశుద్ధ్యం వంటి అంశాలకు చెందిన మొత్తం 418 అర్జీలు అందాయి.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అందిన దరఖాస్తులు, అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి సత్వరం పరిష్కరించాలన్నారు. ఆయా శాఖల్లో నమోదైన అర్జీలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. జిల్లా స్థాయి అధికారి ఆడిట్ చేసి నివేదిక పంపించిన తర్వాత వాటిని రాష్ట్రస్థాయిలో ఆడిట్‌కి పంపించడం జరుగుతుందని ఆయన తెలిపారు.కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ విభాగాల అధిపతులు తదితరులు పాల్గొన్నారు.

## రామచంద్రపురం ఏపీఎస్ఆర్టీసీ డిపోకు స్వచ్ఛ ఆంధ్ర అవార్డు



**రావులపాలెం, మేజర్ న్యూస్ :** డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని రామచంద్రపురం ఏపీఎస్ఆర్టీసీ డిపోకు జిల్లాస్థాయిలో మరొక అరుదైన "స్వచ్ఛ ఆంధ్ర అవార్డు" లభించింది. ఈ అవార్డును శ్రీ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ స్వయంగా అందజేశారు. రామ చంద్రపురం డిపో మేనేజర్ పేపకాయల భాస్కర్ రావు ఈ పురస్కా రాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా కోనసీమ జిల్లా డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ ఆఫీసర్ (డి.పి.టి.ఓ) రాఘవ కుమార్ ఈ కార్యక్రమంలో పాల్గొని రామచంద్రపురం డిపో మేనేజర్‌ని అభినందించారు.ఈ సందర్భంగా డిపో మేనేజర్ మాట్లాడుతూ, "డిపో కార్మిక సోదరుల సమైక్య కృషి, క్రమశిక్షణ మరియు శ్రద్ధతోనే ఈ అవార్డును సాధించగలిగాం" అని తెలిపారు. రామచంద్రపురం డిపో సిబ్బందికి మరియు డా.బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాకు ఇది గర్వకారణమైన ఘనతగా నిలిచింది.

# సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

**– ఐటీడీఏ గ్రీవెన్స్‌లో పివో స్మరణ్ రాజ్**



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** ఏజెన్సీ ప్రజలకు సంబంధించి గ్రీవెన్స్ లో వచ్చిన సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి స్మరణ్ రాజ్ ఆదేశించారు. సోమవారం స్థానిక ఐటిడిఎ సమావేశపు హాలులో వివిధ శాఖల అధికారులతో ప్రజా సమస్యల పరిష్కార వేదిక(గ్రీవెన్స్) కార్యక్రమాన్ని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి స్మరణ్ రాజ్, ఏపీఓ జనరల్ డి.ఎన్.వి.రమణ, గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రుక్మండయ్య, సబ్ కలెక్టర్ కార్యాలయం పరిపాలనా అధికారిణి యం.సావిత్రి నిర్వహించారు. ఈ సందర్భంగా ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి స్మరణ్ రాజ్ మాట్లాడుతూ వివిధ సమస్యలపై ఈ వారం సుమారు 63 దరఖాస్తులు రావడం జరిగిందని తెలిపారు.

వై.రామవరం మండలం ధారగడ్డ గ్రామంలో 300 మీటర్లకు రెండు సిసి రోడ్లు అదేవిధంగా కమ్యూనిటీ హాలు ఏర్పాటు చేయాలని పీసా ఉపాధ్యక్షులు గోరగాలి లక్ష్మణరావు, దూడ కుశరాజు దరఖాస్తు సమర్పించారు. దేవీపట్నం మండలం పోలవరం ముంపునకు గురైన ఇందుకూరు 2 ఆర్ అండ్ ఆర్ కాలనీలో సత్యసాయి త్రాగునీరు ఏర్పాటు చేయాలని కాలనీ నుండి ఇందుకూరు గ్రామం వరకు మూడు కిలోమీటర్లకు సీసీ రోడ్డు ఏర్పాటు చేయాలని, స్మశాన వాటికలో ప్రహరీ గోడ ఏర్పాటు చేయాలని, అదేవిధంగా స్మశాన వాటికలో దాన సంస్కారాలు చేసే ఐరన్ దొడ్డి ఏర్పాటు చేయాలని తోకల శ్రీకృష్ణ, తోకల పొట్టయ్య, ఎర్రగుంట వీర చంద్ర రెడ్డి దరఖాస్తు సమర్పించారు. దేవీపట్నం మండలం చొప్పగొండ గంగవరం గ్రామం నుండి మునకలగడ్డ గ్రామ వరకు మూడు కిలోమీటర్లకు సీసీ రోడ్డు మధ్యలో కల్వట్లు ఏర్పాటు చేయాలని కోసు లచ్చిబాబు దరఖాస్తు సమర్పించారు. వై.రామవరం మండలం ఎగువ ప్రాంతంలోని పాలగడ్డ గ్రామం నుండి బొడ్డగండి గ్రామ వరకు 15 కిలోమీటర్ల సిసి రహదారి ఏర్పాటు చేయాలని, అదేవిధంగా 12 గ్రామాలకు సంబంధించిన లింక్ రోడ్లు ఏర్పాటు చేయాలని, బొడ్డగండి గ్రామం నుండి నాగలోవ వరకు నాలుగు కిలోమీటర్ల రహదారి ఏర్పాటు చేయాలని, అదేవిధంగా నాగలోవ గ్రామం నుండి కల్లెపుగొంది గ్రామం వరకు రెండు కిలోమీటర్లు సిసి రోడ్ ఏర్పాటు చేయాలని, అదేవిధంగా బొడ్డగండి గ్రామం నుండి రాకోట, డి.మామిడివాడ గ్రామాలకు ఆరు కిలోమీటర్ల రహదారి ఏర్పాటు చేయాలని సరంకోట అబ్బాయిరెడ్డి, నైని లచ్చిరెడ్డి దరఖాస్తు సమర్పించారు. రంపచోడవరం మండలం వేములకొండ పంచాయితీలోని సోకులుగూడెం గ్రామంలో 21 మంది గిరిజనులకు ఆధార్ కార్డులు ఏర్పాటు చేయాలని, చెలక వీధి నుండి కాకవాడ గ్రామం వరకు మూడు కిలోమీటర్లకు రహదారి పనులు ప్రారంభించి మధ్యలో ఆపేయడం జరిగిందని వెంటనే రోడ్డు పనులు ప్రారంభించి రోడ్డు పూర్తి చేయాలని వేములకొండ పంచాయతీ సర్పంచ్ కొమరం పండుదొర, ఎంపీటీసీ నర్రి పాపారావు దరఖాస్తు సమర్పించారు.

ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పి. అంబేద్కర్, పశుసంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ షరీఫ్, సబ్ డిఎఫ్ఓ అనూష, పిహెచ్ఓ దేవదానం, ఉపాధి హామీ పథకం ఎపిడి శ్రీనివాస్ విశ్వనాధ్, ఎడీఏలు కె.సావిత్రి, రామ్మోహన్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు ఐ.శ్రీనివాసరావు, సుబ్బయ్య, తహసిల్దార్ బాలాజీ, ఎంపీడీవో ఆఫీస్ ఏవో పి.జయంతి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు పి.వెంకటరమణ, రామచంద్రమూర్తి, మల్లికార్జునరావు, సుబ్బయ్య, భవానీ, రమేష్, ఏఎంఓ విజయభాస్కర్, వెలుగు ఏపిడి దేగలయ్య, డాక్టర్ శిరీష, కేథరిన్, డిప్యూటీ తహసిల్దార్లు స్వామి, శివ, సూపరిడెంట్ బి.కిషోర్, డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే ఎం.లక్ష్మణ్, సబ్ రిజిస్టర్ ఉపేంద్ర, పీఎంయు అధికారిని చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

## బాణా సంచా తయారీ కేంద్రాలను తనిఖీ చేసిన రెవెన్యూ, పోలీస్, ఫైర్ అధికారులు

**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సోమవారం పెద్దాపురం తహశీల్దార్ సిహెచ్.వెంకట లక్ష్మీ, సిఐ పి.విజయశంకర్, ఎడిఎఫ్ఓ ఎం.శ్రీహరి జగన్నాధ్, ఎస్సై వి.మౌనికలు మండల, పట్టణ పరిధిలో గల బాణాసంచా తయారీ కేంద్రాలను తనిఖీ చేశారు. దీనిలో భాగంగా జి.రాగంపేట, పెద్దాపురం పరిధిలో గల తయారీ కేంద్రాల వద్ద నిర్వాహకులకు పలు సూచనలు జారీ చేశారు. అనంతరం తయారీ కేంద్రాలలో ఉన్న సదుపాయాలు, కార్మికుల పట్ల తీసుకునే భద్రత ఏర్పాట్లును వారు తనిఖీ చేయడం జరిగింది. బాణాసంచా తయారీ కేంద్రాల వద్ద అప్రమత్తంగా ఉండాలని తూచ తప్పకుండా ఫైర్‌సేఫ్టీ విధానాలను పాటించాలని వారు తెలిపారు. వారి వెంట పోలీస్, రెవెన్యూ, ఫైర్ సిబ్బంది ఉన్నారు.



# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంప్





**అమలాపురం, మేజర్ న్యూస్ :** అంబేద్కర్ కోనసీమ జిల్లా కేంద్రం అమలాపురం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిభిరం నిర్వహించారు. పట్టణంలోని కాలేజ్ రోడ్ నందలి లయన్స్ క్లబ్ కార్యాలయం వద్ద క్లబ్ అధ్యక్షుడు సూదా గణపతి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గణపతి మీడియాతో మాట్లాడుతూ హైదరాబాద్‌కు చెందిన ఎవిస్ హాస్పిటల్స్ పర్యవేక్షణలో వెరికోస్ వెయిన్స్‌కు సంబంధించి ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసామని పేర్కొన్నారు. అలాగే ఆళ్లగడ్డకు చెందిన వేద నాచురల్స్ పంచగవ్య ఆరోగ్య కేంద్రం వారిచే ఉచిత కన్సల్టేషన్‌ను కూడా ఏర్పాటు చేసామని అన్నారు. మధుమేహం, అధిక రక్తపోటు, థైరాయిడ్, సంతానలేమి, చర్మవ్యాధులకు మహర్షులచే తెలియపరచబడిన ప్రాచీన సాంప్రదాయ, భారతీయ వైద్య విధానం గురించి వివరించి దీర్ఘగాలిక వ్యాధులను ఏరకంగా తగ్గించుకోవచ్చు అనే విషయాలను పంచగవ్య ఆరోగ్య కేంద్రం వారు తెలియజేయడం జరిగిందని వెల్లడించారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు ఈ శిబిరాన్ని నిర్వహించామని, సుమారు 100 మంది వ్యక్తులు ఈ శిబిరంలో పాల్గొని సేవలను వినియోగించుకున్నారని తెలిపారు. ఈ శిబిరంలో ఏవీఎస్ హాస్పిటల్స్ డాక్టర్ బి.లావణ్య, కౌన్సిలర్ పి.భానుశ్రీ, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ బి.శ్రీనివాస్, వేద నేచురల్స్ ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ వి.నరేంద్రదేవ్ మరియు లయన్స్ క్లబ్ కార్యదర్శి లయన్ బెహరా వీర హనుమంతరావు, పాస్ట్ మల్టిపుల్ కౌన్సిల్ చైర్మన్ లయన్ సేట్ అనిల్ కుమార్, ఐపిపి లయన్ రవణం వేణుగోపాల్ రావు, మొదటి వైస్ ప్రెసిడెంట్ లయన్ చిక్కాల సతీష్, లయన్ సుగ్గు గోపాలకృష్ణ (గోపి), లయన్ గుమ్మళ్ళ అచ్యుత రామయ్య (తాతయ్య కాపు) తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 3 అర్జీలు



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** సోమవారం పెద్దాపురం ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమానికి 3 అర్జీలు వచ్చినట్లు ఆర్డీఓ కె.శ్రీరమణి తెలిపారు. ఈ అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని ఆర్డీఓ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎడిఎ దైవకుమార్, హౌసింగ్ ఏఇ రవిశంకర్, ప్రధానోపాధ్యాయులు బి.జె.రవీంద్ర, మున్సిపల్ సిబ్బంది ప్రసాద్, డిఎల్‌పిఓ కార్యాలయ సిబ్బంది రెడ్డి, డివిజన్‌లోని వివిధ శాఖల డివిజన్ స్థాయి అధికారులు, అర్జీదారులు తదితరులు పాల్గొన్నారు.

## పిసి, పి& డిటి చట్టం పటిష్ఠ అమలుకు చర్యలు

**– ఆర్డీఓ కె.శ్రీరమణి**




**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం ఆర్డీఓ కార్యాలయంలో సోమవారం ఆర్డీఓ కె.శ్రీరమణి అధ్యక్షతన డిప్యూటి డిఎం & హెచ్ఓ డా.ఎన్. ప్రశాంతి ఆధ్వర్యంలో గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధ చట్టం (పిసి, పి& డిటి) పై సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆర్డీఓ తెలుపుతూ లింగ నిర్ధారణ నిషేధ చట్టం 1994 అమలుపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం డివిజన్ పరిధిలోని చట్టం అమలుతీరు, స్కానింగ్ కేంద్రాల రిజిస్ట్రేషన్, రెన్యువల్, డెకాయ్ ఆపరేషన్లు, ఆకస్మిక తనిఖీలు తదితర సంబంధిత వివరాలపై ఈ సమావేశంలో చర్చించారు. ఈ కార్యక్రమంలో కమిటి సభ్యులు అడ్వకేట్లు సత్య రవికుమార్, లోక్ అదాలత్ సభ్యులు కె.వెంకటాచలం, డా.జయేష్, డా.రాజేష్, డిప్యూటి హెచ్ఇఓలు పి.సురేష్‌కుమార్, కె.కృష్ణప్రసాద్, ఎన్.గౌరీశ్వరి, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వెంకన్న బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలి

**– కలెక్టర్, ఎస్పీ తదితరులకు బ్రహ్మోత్సవాల ఆహ్వానం**



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** ఈ నెల 10 నుండి జరగనున్న వాడపల్లి వెంకటేశ్వర స్వామివారి 13వ వార్షిక బ్రహ్మోత్సవాలను విజయవంతం చేసేందుకు కృషి చేస్తున్నట్లు ఆలయ చైర్మన్ ముదునూరి వెంకటరాజు, డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు లు అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్, జాయింట్ కలెక్టర్ నిశాంతి, జిల్లా ఎస్పీ రాహుల్ మీనా, రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ తదితరులకు బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికలను, స్వామివారి చిత్రపటాన్ని అందించి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 10 నుంచి 18 వరకు తొమ్మిది రోజులపాటు జరగనున్న ఉత్సవాలకు ఉభయ తెలుగు రాష్ట్రాలతో పాటు ఒడిశా, కర్ణాటక, తమిళనాడు తదితర రాష్ట్రాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి స్వామివారిని దర్శించుకుంటారని, బ్రహ్మోత్సవాలకు రెండు లక్షల మంది భక్తులు వస్తారని అంచనా వేస్తున్నట్లు చెప్పారు.

# సర్ ఆర్థర్ కాటన్ రూపొందించిన సరిహద్దులు ఆధారంగా సరిహద్దు రాళ్లు ఏర్పాటుకు శ్రీకారం

**– జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్**



**అమలాపురం, మేజర్ న్యూస్ :** స్థానిక శాసనసభ్యులు అయితాబత్తుల ఆనందరావు స్ఫూర్తితో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో బ్రిటిష్ కాలము నాటి మ్యాపులు సర్వే ప్రమాణాల ప్రకారం పంట కాలువలు డ్రైనేజీలకు సర్ ఆర్థర్ కాటన్ రూపొందించిన సరిహద్దులు ఆధారంగా సర్వే ప్రయోగాత్మకంగా నిర్వహించి సరిహద్దు రాళ్లు ఏర్పాటుకు శ్రీకారం చుట్టడం జరిగిందని జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ వెల్లడించారు. సోమవారం ఈ మేరకు నడిపూడి లాకు వద్ద బ్రిటిష్ కొలమానం ప్రకారం సర్వే నిర్వహించి సరిహద్దు రాళ్లు ఏర్పాటు చేసే ప్రక్రియకు నాంది పలికారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ఉన్న డ్రైన్లు పంటకాలు వలు సర్వేను నాలుగైదు నెలల్లో పూర్తి చేసి పూర్తిగా ఆక్రమణలను తొలగిస్తూ సరిహద్దు రాళ్లు ఏర్పాటుకు ప్రతిపాదించామన్నారు. అలాగే నూతనంగా జిల్లా ఏర్పాటు కావడం, రైతులకు సకాలంలో సాగునీరు అందించడంతో పాటు మురుగునీరు సవ్యంగా పారేలా చర్యలు చేపట్టి పంటలు ముంపుకు గురికాకుండా ఉండేలా అడ్డంకులను తొలగించడం, పెరుగుతున్న జనాభా అవసరాలు కనుగుణంగా ట్రాఫిక్ పూర్తిగా నివారిం చేందుకు గ్రామాలలో వాణిజ్య కూడళ్ళు, రద్దీ ప్రాంతాలలో ఏర్పాటు చేసిన విగ్రహాలు సర్వే ప్రకారం తొలగిస్తూ పంచా యతీలు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సర్వే అనంతరం బ్రిటిష్ సర్వే కొలమానం ప్రకారం 100 మీటర్లకు ఒక సరిహద్దు రాయిని ఏర్పాటు చేసి ఆ స్తంభంపై ఇయర్ మార్క్ పూర్తి వివరాలను రాయించడం జరుగుతుం దన్నారు. భవిష్యత్తులో ఎవరు ఈ సరిహద్దు దాటి ముందుకు రాకూడదని ఆయన హెచ్చరించారు ఆక్రమణలను న్యాయబద్ధంగా తొలగించేందుకు ఆయా గ్రామాల ప్రజలు పూర్తిగా జిల్లా యంత్రాంగానికి సహకరించాలన్నారు. స్థానిక శాసనసభ్యులు స్ఫూర్తితో సోమవారం నడికుడి లాకు వద్ద బ్రిటిష్ సర్వే ప్రమాణాలకు అనుగు ణంగా సర్వే నిర్వహించి తొలుతగా సరిహద్దు రాయిని స్థాపించడం జరిగిందన్నా రు. తొలుతగా అమలా పురం నియోజకవర్గంలో రెండు నెలల్లో పంట కాలువలు మురికి కాలువలు గట్లు సర్వే నిర్వహించడం తదుపరి సరిహద్దు రాళ్లు స్థాపించడం జరుగుతుందన్నారు. ఈ ప్రక్రియ సంబంధించి ఆర్డిఓ నోడల్ అధికారి జాయింట్ కలెక్టర్ నోడల్ అథారిటీగా వ్యవహరిస్తారన్నారు. స్థానిక శాసన సభ్యులు ఆనందరావు మాట్లాడుతూ రాష్ట్ర జల వన రుల శాఖ చరిత్రలోనే నిలిచిపోయేలా జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ జిల్లా జాయింట్ కలెక్టర్ నిషాంతి సహకారంతో అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గంలో అన్ని ప్రధాన పంట కాలువలు మురుగు కాలువలు సరిహద్దుల వెంబడి బ్రిటిష్ కాలంనాటి మ్యాపులు ఆధారంగా సర్వే నిర్వహించడానికి చారిత్రాత్మక నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. బ్రిటిష్ కాలం నాటి సర్ ఆర్డర్ కాటన్ ఏర్పాటుచేసిన ఈ వంట కాలువలు డ్రైనేజీ వ్యవస్థ మ్యాప్ ఆధారంగా ఈ సర్వేను నిర్వహించి పూర్తిగా ఆక్రమణలను తొలగిస్తూ రైతాంగానికి మేలు చేకూర్చే దిశగా ముందడుగు పడిందన్నారు. కాలానుగుణంగా పెరుగు తున్న అవసరాలకు ఈ సర్వే సరిహద్దు రాళ్లు ఏర్పాటు ప్రక్రియ ఎంతగానో దోహదపడగలదన్నారు. ఎక్కడ స్పష్టమైన రికార్డులు లేకపోవడంతో బ్రిటిష్ కాలం నాటి సర్వే ప్రకారం ఈ ప్రక్రియను అమలు చేస్తున్నామన్నారు. కావున అందరి సహకారంతో ఒక యజ్ఞం మాదిరిగా రైతులు ప్రజలు పూర్తిగా భాగస్వామ్యం కావాల్సిన అవసరం ఉందన్నారు. చమురు సహజవాయువు నిక్షేపాలను వెలికితీస్తున్న సంస్థలకు ఈ సర్వే వల్ల ఆక్రమణలు తొలగించబడి సుమారు 50 అడుగులు విస్తరణతో రోడ్లువెడల్పు చేయబడి పటిష్టమైన రహదారులు నిర్మించేందుకు ఈ సర్వే ఉపకరిస్తుందన్నారు. గ్రామాలకు రోడ్లు విస్తరణ జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ నిశాంతి, ఆర్డీవో కే.మాధవి, అముడా చైర్మన్ అల్లాడ స్వామి నాయుడు, నాయకులు మెట్ల రమణబాబు, తాసిల్దార్ అశోక్ ప్రసాద్, రెవెన్యూ సర్వే సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఛండీహెూమంలో పాల్గొన్న భక్తులు



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** పెద్దాపురం పట్టణంలో వేంచేసియున్న శ్రీశ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానం నందు సోమవారం ఆలయ అసిస్టెంట్ కమీషనర్ కె.విజయలక్ష్మి సూచనల మేరకు, వేదపండితులు మరిడమ్మ అమ్మవార్కి పౌర్ణమి సందర్భంగా ఛండీహెూమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేదపండితులు ఐ.వి.ప్రసాదశర్మ, ఎన్.వి.శాస్త్రి, శంకర శాస్త్రి, ఆసాదులు రాయ రామచంద్రప్రసాద్ (నాని), రాయ విజయ్ కుమార్, సిబ్బంది వెంకటరమణ, గౌరి, వరహాలు, లోవ, శివ తదితరులు పాల్గొన్నారు. అనంతరం వేదపారాయణ దారులు, ఆసాదులు పూజా అర్చన కార్యక్రమం నిర్వహించారు. దేవస్థాన ఆధ్వర్యంలో ప్రసాదం వితరణ జరిగింది.

# హెచ్ఎం ఆదిలక్ష్మికి స్వచ్ఛ ఆంధ్రా స్వచ్ఛ అవార్డ్



**రాజవొమ్మంగి,మేజర్‌న్యూస్:**రాజవొమ్మంగి జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు ఆదిలక్ష్మికి స్వచ ఆంధ్ర స్వచ్ఛ అవార్డ్ వరించింది. పాడేరులో జిల్లా కలెక్టర్దినేష్ కుమార్, జీసీసీ చైర్మన్ కె.శ్రవణ్ కుమార్, పాడేరు ఐటిడిఎ పిఓ పూజశ్రీ, ట్రై నీ కలెక్టర్ సమక్షంలో ఎంపీపీ గోము వెంకటలక్ష్మి చేతులు మీదుగా ఆదిలక్ష్మి అవార్డ్ అందుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ వెం కటలక్ష్మి ఐటీడీఏ పి ఓ పూజశ్రీకి పుష్ప గుచ్ఛం అందజేశారు.

## వన్య ప్రాణుల పరిరక్షణలో అందరూ భాగస్వాములు కావాలి



**– డా.డి.సునీత**

**ఏలేశ్వరం, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ డిగ్రీ కళాశాల అటవీ శాఖ మరియు ఎన్ఎస్ఎస్ అద్వర్యంలో వన్య ప్రాణుల వారోత్సవంలో భాగంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అవగాహన కార్యక్రమంఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అధితిగా కళాశాల ప్రిన్సిపల్ డా.డి సునీత హాజరై విద్యార్డులను ఉద్దేశించి మాట్లాడుతూ భారతదేశంలోని వృక్షజాలం, జంతుజాలాన్ని రక్షించడం, పరిరక్షించడంపై ప్రజలకు అవగాహన కల్పించడం ఈ వారోత్సవాల ప్రధాన ఉద్దేశ్య మని భూమి పై మానవ జాతి సుఖ సంతోశాలతో జీవించాలంటే మనతో పాటు అన్నీ జీవజాతులు జీవించాలని కోరారు. పోచింగ్, బయోపైరసీ, అడవి ఉత్పత్తుల అక్రమ వ్యాపారం వంటివి జీవి జాతుల క్షీనతకు కారణమవుతున్నా యని వాటిని అరికట్టే ప్రయత్నంలో అందరూ భాగస్వాములు కావాలని కోరారు. మొక్కలు నాటితే అన్నీ జీవజాతులకు ఆహారం సరఫరా చేసినట్టేనని తెలియజేశారు. ఎట్టి పరిస్థితులలోనూ వన్యప్రాణులకు అపకారం తలపెట్టవద్దని విద్యార్డులకు చూసించారు. డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ ఎం. జాన్ మాట్లాడుతూ అక్కడైనా జంతువులకు హాని తలపెట్టినట్లైతే వెంటనే సంభందిత అటవీ శాఖ అదికారులకు సమాచారం ఇవ్వాలని అది మన భాధ్యతగా భావించి జీవరాశుల మనుగడకు బాటలు వేయాలని కోరారు. వన్యప్రాణుల సంరక్షణ అనే అంశంపై వక్తృత్వ పోటీలు నిర్వహించి గెలుపొందిన కిలాడి అఖిల, పెద్ద దుర్గాకు ప్రిన్సిపల్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ కె. వేంకటేశ్వర రావు జాతీయ సేవా పథకం ప్రోగ్రాం అధికారి డా.ప్రయాగ మూర్తి ప్రగడ అధ్యాపకులు కెసురేశ్, డా.మదీనా, డా. శివ ప్రసాద్, శ్రీలక్ష్మి, వీరభద్ర రావు, డా.బంగార్రాజు, సతీశ్, మేరీ రోజలీనా, పుష్పా, రాజేష్ అటవీ శాఖ సిబ్బంది మీనాక్షి, కె అప్పలకొండ కె శ్రీనివాస రావు , శేఖర్ బాబు కె. శివ మరియు అధ్యాపకేతర సిబ్బంది సత్యనారాయణ , ధర్మ రాజు , దివ్య,రామలక్ష్మి కమల, కళావతి, పెద్ద సంఖ్యలో విద్యార్థిని విద్యార్డులు పాల్గొన్నారు.

# ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో జీఎస్టీ ర్యాలీ..

**ఏలేశ్వరం, మేజర్ న్యూస్ :** యన్ డి ఏ కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు ఆర్థిక భరోసా దిశగా జీఎస్టీ సంస్కరణలు చేపట్టిందన నేపథ్యంలో ఏలేశ్వరం మండలం యర్రవరం గ్రామంలో అవగాహన ర్యాలీ చేపట్టారు. జిల్లా ఉద్యానవన శాఖ అధికారి, టీ వీ సీరిల్, ఏలేశ్వరం మండల పరిషత్ అభివృద్ధి అధికారి సిహెచ్ రవికుమార్ వర్మ, గ్రామ నాయకులు ఆధ్వర్యంలో సూపర్ జియస్‌టి, సూపర్ సేవింగ్స్ అను నినాదాలతో ఈ అవగాహన ర్యాలీ నిర్వహించారు. పలు వ్యాపార సంస్థలు,వ్యవసాయ క్షేత్రాలు వద్ద సూపర్ జియస్‌టి, సూపర్ సేవింగ్స్ కరపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ ప్రభుత్వంఇలాంటిఆర్థిక సంస్కరణలు చేపట్టడం వల్లన పలు రంగాల వ్యాపారస్తులకు లాభం చేకూరుతుందని అన్నారు. జియస్‌టీ సంస్కణలు వల్ల రైతులకు, విద్యారంగానికి, చిరు వ్యాపారులకు, యువ సాంకేతిక నిపుణులకు, పేద మధ్యతరగతి వర్గాలకు, పేద మధ్యతరగతి గృహిణులు కు మేలు జరగనుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బీసెట్టి అప్పలరాజు, కూటమి నాయకులు,



బస్వా ప్రసాద్, మైరాల కనకారావు, తోట వెంకటేశ్వరరావు, గంగిరెడ్ల మణికంఠ ఆకుల నాని, బండారు సూరిబాబు, పంచాయతీ కార్యదర్శి వర్మ, సచివాలయ సిబ్బంది, ఉద్యాన శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జీఎస్టీతో తగ్గిన ధరలపై అవగాహన కల్పించాలి



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** జీఎస్టీ ద్వారా వివిధ వస్తువులపై తగ్గిన ధరలు గురించి ఉపాధ్యాయులతో పాటు విద్యార్థులు తెలుసుకొనే విధంగా అవగాహన కల్పించే బాధ్యత అందరిపై ఉందని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి స్మరణ్ రాజ్ పేర్కొన్నారు. రంపచోడవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అన్ని మండలాల ఉపాధ్యాయులకు సూపర్ జీఎస్టీ, టీచింగ్ ఎట్ టాలెంట్ లెవెల్‌పై నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమాన్ని సోమవారం సాయంత్రం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి పరిశీలించారు. ఈ సందర్భంగా ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి స్మరణ్ రాజ్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సూపర్ జీఎస్టీ లో వివిధ రకాల వస్తువులపై తగ్గిన ధరలను ఉపాధ్యాయులు అందరూ తెలుసుకొని విద్యార్థులకు వివరించాలన్నారు. ఆరు రోజులపాటు మూడో తరగతి నుండి పదో తరగతి విద్యార్థులకు విద్య బోధిస్తున్న ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. జీఎస్టీ గురించి టీచింగ్ ఎట్ టాలెంట్ లెవెల్ కొరకు క్విజ్, వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరుగుతుందని ఆయన అన్నారు. ఉపాధ్యాయులు అందరూ ఆరు రోజులపాటు జరిగే శిక్షణలో పూర్తిగా అవగాహన చేసుకోవాలన్నారు. క్విజ్ పోటీలు, వ్యాచ రచన పోటీ లలో బాగా ప్రతిభ కనబరిచిన వారికి బహుమతి లు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రుక్మండయ్య, ఏజెన్సీ డీఈవో వై. మల్లేశ్వరరావు, సహాయక గిరిజన సంక్షేమ శాఖ అధికారులు కృష్ణమోహన్, రామ తులసి, సుజాత, మండల విద్యాశాఖ అధికారులు బాపన్న దొర, ఎంవివి సత్యనారాయణ, సూరారెడ్డి, అబ్బాయి దొర, డిఆర్పీలు, సిఆర్‌టి లు, రిసోర్స్ పర్సన్‌లు, ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు, సూపర్డెంట్ బి.కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛతలో పోటీతత్వాన్ని పెంచేందుకు స్వచ్ఛత అవార్డులు ఆదర్శంగా నిలుస్తాయి

**– జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్**



**అమలాపురం, మేజర్ న్యూస్ :** కార్యక్రమాల్లో అగ్రగామిగా గ్రామాలను నిలపడం, గ్రామాల మధ్య స్వచ్ఛతలో పోటీతత్వాన్ని పెంచేందుకు ప్రేరణగా స్వచ్ఛత అవార్డులు నిలుస్తాయని జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ వెల్లడించారు. సోమవారం స్థానిక సత్యనారాయణ గార్డెన్ నందు జిల్లా స్థాయిలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర అవార్డుల ప్రధానోత్సవం 2025 ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా స్థాయిలలో వివిధ కేటగిరీల్లో అవార్డులు ప్రధానం చేశారు. స్వచ్ఛత రంగంలో గుర్తింపు పొందిన మునిసి పాలిటీలకు, గ్రామ పంచాయితీలకు, స్కూల్స్, ఆసుపత్రులు, కార్యాలయాలు, రైతు బజార్లు, బస్సు స్టేషన్లు, పారిశుధ్య కార్మికులు స్వయం సహాయక సంఘాలకు అవార్డులు జారీ చేశారన్నారు. స్వచ్ఛత, పారిశుద్ధ్యం, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నియంత్రణ, ఘనీభవ ఆర్థిక వ్యవస్థ ప్రోత్సాహం వంటి విధానాలను పురోగమింప చేసేందుకు స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర అనే కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందన్నారు. స్వచ్ఛత పారిశుధ్యాన్ని ప్రోత్సహించడంలో అత్యుత్తమ పనితీరును ప్రదర్శించిన వారికి గుర్తింపు ఇస్తూ ఈ అవార్డులను ప్రధానం చేయడం జరిగిందన్నారు.

అమ్మడా చైర్మన్ అల్లాడ స్వామినాయుడు మాట్లాడుతూ చెత్త సేకరణ, వ్యర్థాల నిర్వహణ ప్లాస్టిక్ నిషేధం, ప్రజల భాగస్వా మ్యం వంటి అంశాలలో అత్యుత్తమ కృషి చేసినవారిని, ముఖ్యంగా పారిశుద్ధ్య కార్మికులను స్వచ్ఛతా యోధులు గ్రీన్ అంబాసిడర్‌లను స్వయం సహాయక సంఘాలను సత్కరించడం. స్వచ్ఛతను కేవలం ప్రభుత్వ కార్యక్రమంగా కాకుండా, ప్రతిఒక్కరూ భాగస్వామ్యం కావాల్సిన జీవన విధానంగా మార్చడానికి ప్రజల్లో అవగాహన కల్పించడం వారిని ప్రేరేపించడం. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డుల తరహా లోనే జిల్లా స్థాయిలో ఒక వ్యవస్థను ఏర్పాటు చేసి, స్వచ్ఛత ప్రమాణాలను పెంచడం, తద్వారా జిల్లాను పరిశుభ్రమైన, పచ్చని మరియు ఆరోగ్యకరమైన జిల్లాగా తీర్చిదిద్దాల న్నారు. స్థానిక మున్సిపల్ కమిషనర్ వి.నిర్మల్ కుమార్ మాట్లాడుతూ స్వర్ణాంధ్ర స్వచ్ఛ – ఆంధ్ర అవార్డులు స్వచ్ఛ ఆంధ్ర మిషన్‌కు మరింత జవాబు దారీతనం పారదర్శకత మరియు ప్రేరణ ఇవ్వడానికి ఉద్దేశించ బడ్డాయన్నారు. ఉత్తమ స్వచ్ఛత హరిత అంబాసిడర్లుగా ఉండ్రా జవరపు మారేష్, డాంగేరు గంగవరం మం డలం, 2. కొల్లు అర్జునరావు, పాలగుమ్మి, అమలాపురం, 3.యార్లగడ్డ వెంకాయమ్మ, సాకుర్రు అమలాపురం 4.చంద్రమల్ల చంద్రరావు, పాలతోడు మండపేట, పెయ్యల వెంకట్రావు, భట్నవిల్లి అమలాపురం ఉత్తమ స్వచ్ఛత వశిష్ట లయాన్స్ క్లబ్ అసోసియేషన్, మామిడికుదురు, 3. సేవ్ నేచర్ మహిళా సంఘం, కేశన కుర్రు, ఉత్తమ స్వచ్ఛత యోధులు, రేలంగిసత్య నాగేశ్వరరావు, అమలాపురం మునిసిపాలిటీ యార్లగడ్డ సుబ్బాయమ్మ, అమలాపురం మునిసి పాలిటీ.బొట్టా సూరి బాబు, మండపేట మునిసిపాలిటీ, వడ్డాడి దుర్గారావు, మండపేట మునిసి పాలిటీ, వడ్డాది సత్తిబాబు, రామచం ద్రపురం మునిసిపాలిటీ, స్వచ్ఛ అంగన్వాడీలు అమలాపురం అంగన్ వాడీ, జొన్నాడ అంగన్‌వాడి, మలికిపురం అంగన్‌వాడి మారేడుబాక అంగన్‌వాడి, 5.పాతగన్నవరం అంగన్‌వాడి, స్వచ్ఛ బస్ స్టేషన్లు రామచంద్ర పురం బస్ స్టేషన్, స్వచ్ఛ ప్రభుత్వ కార్యాలయాలు కలెక్టరేట్, అమలాపురం, మండపేట మునిసిపాలిటీ ఆఫీస్, కొత్తపేట స్వచ్ఛ గ్రామ పంచాయతీలుగా దంగేరు, దంగేరు కె.గంగవ, 2.కొమరగిరిపట్నం, అల్లవరం 3.పాలతోడు, శివకోడు, రాజోలు స్వచ్ఛ హాస్పిటల్ పిహెచ్‌సి అల్లవరం, బెండమూరిలంక పీహెచ్సీ గోపాలపురం 3. కమ్యూనిటీ హెల్త్ సెంటర్ కొత్తపేట, స్వచ్ఛ హాస్టళ్లు కళాశాల బాలుర హాస్టల్, రాజోలు. స్వచ్ఛ పరిశ్రమలు అవంతి ఫ్రోజెన్ ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్, గోపాలపురం రావులపాలెం, ఇండస్ట్రీస్ లిమిటెడ్, ఈతకోట రావులపాలెం, స్వచ్ఛ మునిసిపా లిటీలు మండపేట మునిసిపాలిటీ, స్వచ్ఛ గురుకుల పాఠ శాలలు 1.డాక్టర్ అంబేద్కర్ గురుకులం, (బాలురు) గోడి , కొమర గిరిపట్నం, స్వచ్ఛ రైతు బజార్లు రామచం ద్రపురం రైతు బజార్ అమలా పురం.మొత్తం 49 అవార్డులను జిల్లాస్థాయిలో ప్రధానం చేశారన్నారు. రాష్ట్రస్థాయిలో ఎంపికైన ఆత్రేయ పురం మండలం లొల్ల గ్రామ పంచాయతీకి రాష్ట్ర ముఖ్యమంత్రి అవార్డును ప్రధానం చేశారన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో కే.మాధవి, మున్సిపల్ చైర్ పర్సన్ రెడ్డి సత్య నాగేంద్రమణి, సిపిఓ మురళీకృష్ణ, మున్సిపల్ కౌన్సిలర్లు జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు. లయన్స్ క్లబ్ అమలాపురం వశిష్టకు కలెక్టర్ చేతుల మీదుగా స్వచ్ఛ ఆంధ్రా అవార్డ్స్ 2025 లభించింది. ఈ అవార్డ్ అందుకున్న వారు లయన్స్ క్లబ్ వశిష్ట ప్రథమ వైస్ ప్రెసిడెంట్ లయన్ చిక్కాల అరుణ మరియు క్లబ్ అడ్మినిస్ట్రేటర్ లయన్ పప్పు కామేశ్వరి దేవి కలెక్టర్ చేతులు మీదుగా అవార్డు అందుకున్నారు.

# పేకాట శిబిరంపై దాడి

**– ఏడుగురు అరెస్ట్, 9740 రూపాయల నగదు స్వాధీనం**

**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** కాకినాడ జిల్లా ఎస్పీ జి బిందు మాధవ్‌కు రాబడిన సమాచారం మేరకు జగ్గంపేట మండలం, కాట్రావులపల్లి గ్రామ శివారులో పేకాట రాయుళ్లు మీద దాడి చేసి ఏడుగురు పేకాట రాయుళ్లను అరెస్ట్ చేసి వారి వద్ద 9 వేల 7 వందల నలభై రూపాయలను స్వాధీనం చేసుకున్న జగ్గంపేట పోలీసులు కేసు నమోదు చేశారు. ఎవరైనా జూద క్రీడలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవనీ జగ్గంపేట సిఐ వైఆర్‌కె శ్రీనివాస్ హెచ్చరించారు. ఎటువంటి అసాం ఘిక కార్యక్రమాలకు పాల్పడవద్దని ప్రజలకు సూచించారు.



# నవోదయం 2.0 -సారా రహిత జిల్లాగా తీర్చిదిద్దుదాం

**– ఫిర్యాదుల కోసం గోప్య కాల్ సెంటర్ – 14405**

**–నాటు సారా తయారీ,రవాణా,అమ్మకాలపై గోప్యంగా ఫిర్యాదు చేయండి**

**– కలెక్టర్ కీర్తి చేకూరి**

**రాజమహేంద్రవరం, మేజర్‌న్యూస్ :** తూర్పు గోదావరి జిల్లా పరిసర ప్రాంతాల్లో ఎవరైనా నాటు సారా తయారు చేసినా, రవాణా చేసినా, అమ్మకాలు జరిపినా వెంటనే కాల్ సెంటర్ 14405 నంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చని జిల్లా కలెక్టర్ డా. కీర్తి చేకూరి తెలిపారు.

సోమవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఎక్సైజ్ శాఖ అధికారులు, జిల్లా అధికారులు పాల్గొన్న సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడుతూ, ఫిర్యాదు చేసిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని, అందువల్ల ప్రజలు ధైర్యంగా ముందుకు రావాలని విజ్ఞప్తి చేసారు. నాటు సారా నిర్మూలన – ప్రజారోగ్యం కోసం ప్రభుత్వ మిషన్ పని చేస్తోందని జిల్లా కలెక్టర్ పేర్కొంటూ, నాటు సారా సేవించడం వల్ల వ్యక్తి ఆరోగ్యానికి తీవ్ర నష్టం కలుగుతుందని, ముఖ్యంగా శరీరంలోని ప్రధాన అవయవాలపై ప్రతికూల ప్రభావం చూపుతుందని వివరించారు. నాటు సారాను నిర్మూలించేందుకు ప్రభుత్వం "నవోదయం 2.0" అనే కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందని, దీని లక్ష్యం ప్రజారోగ్య పరిరక్షణతో పాటు ఆర్థిక, సామాజిక శ్రేయస్సును కాపాడడమేనని ఆమె తెలిపారు. జిల్లాలో 19 మండల స్థాయి కమిటీలను , 240 గ్రామస్థాయి కమిటీలను ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. నాటు సారా తయారీ, నిల్వ, రవాణా



లేదా విక్రయాలపై ఎవరైనా సమాచారం అందించిన యెడల 14405 నంబరుకు కాల్ చేయవచ్చని, ఆ ఫిర్యాదుల ఆధారంగా ఎక్సైజ్ శాఖ ద్వారా తక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

**–ప్రజల్లో అవగాహన –సమగ్ర చర్యలు..**నవోదయం 2.0 కార్యక్రమం కింద జిల్లాలో ఇప్పటివరకు 313 అవగాహన సమావేశాలు నిర్వహించినట్లు, 63 దత్తత అధికారులు నియమించినట్లు జిల్లా ఎక్సైజ్ అధికారి సిహెచ్ లావణ్య తెలిపారు. మండల, గ్రామ స్థాయి కమిటీలు ప్రజల్లో అవగాహన కల్పిస్తూ, నాటు సారా నిర్మూలన దిశగా కృషి చేస్తున్నాయని పేర్కొన్నారు. సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. కీర్తి చేకూరి, జేసీ మేఘ స్వరూప్, జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి లావణ్య, ఇతర అధికారులు కలిసి"నవోదయం 2.0–14405 కాల్ సెంటర్ పోస్టర్"ను ఆవిష్కరించారు.

# శ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారిని దర్శించుకున్న జిల్లా ఎస్.పి. తల్లితండ్రులు



**పెద్దాపురం రూరల్,మేజర్‌న్యూస్ :** పెద్దాపురం పట్టణంలో వేంచేసియున్న ఉభయ తెలుగు రాష్ట్రాలకు ప్రసిద్ధి చెందిన శ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారిని సోమవారం కాకినాడ జిల్లా ఎస్.పి. జి.బింధుమాధవ్ తల్లితండ్రులు శ్రీ శ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారిని దర్శించుకు న్నారు. ఈ సందర్భంగా ఆలయ అసి స్టెంట్ కమీషనర్ కె.విజయలక్ష్మి సూచ నల మేరకు వేదపండితులు అమ్మవారి దర్శనం కల్పించి, వేద ఆశీర్వచనాలు అందజేసి, అనంతరం ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో వేదపండితులు ఐ.వి.ప్రసాదశర్మ, ఎన్.వి.శాస్త్రి, ఆసాదులు రాయ రామచంద్రప్రసాద్ (నాని), రాయ విజయ్‌కుమార్, సిబ్బంది వెంకటరమణ, వరహాలు, లోవ, శివ తదితరులు ఉన్నారు.

# మండలంలో పూర్వ ప్రాథమిక విద్య కార్యక్రమం



**గండేపల్లి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన గండేపల్లి 32 అంగన్వాడి సెంటర్లో పూర్వ ప్రాథమిక విద్య కార్యక్రమం సోమ వారం అంగన్వాడి కార్యకర్త ఎస్తేరు రాణి ఆధ్వర్యంలో నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సెక్టార్ సూపర్వైజర్ పార్వతి ముఖ్యఅతిథిగా హాజరై పిల్లల తల్లిదండ్రుల సమక్షంలో పూర్వ ప్రాథమిక విద్య ఆవశ్యకత గురించి వివరించారు. ముఖ్యంగా నాలుగు అంశాలపై వివరిస్తూ భాష అభివృద్ధి, గణిత అభివృద్ధి, వేద అభివృద్ధి, శారీరక అభివృద్ధి, తదితర అంశములపై వివరించారు. మూడు సంవత్సరాల నుండి ఆరు సంవత్సరముల లోపు పిల్లలు అంగన్వాడి కేంద్రంలో చేర్చడం వల్ల ఉపయోగాలు ఉంటాయని తెలిపారు. పిల్లలను అంగన్వాడి కేంద్రాల్లో చేర్పించి పౌష్టికరమైన ఆహారంతో పాటు పిల్లలకు పూర్వ ప్రాథమిక విద్య ను సక్రమంగా తల్లిదండ్రులు ఉపయోగించుకోవాలని కోరారు. పౌష్టికారమైన ఆహారం పిల్లలకు అందించడం ద్వారా పిల్లలు ధ్రువత్వంగా, ఆరోగ్యంగా ఉంటారని తెలియజేశారు. అలాగే ఈ కార్యక్రమం మండలంలో ఉన్న అన్ని అంగన్వాడీ సెంటర్లలో నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి, కార్యకర్తలు,ఆయాలు పిల్లల తల్లిదండ్రులు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతకు ఘన సన్మానం



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** తమ తోటి స్నేహితుడు ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు అందుకోవడం పట్ల చిన్ననాటి స్నేహితులు సంతోషం వ్యక్తం చేస్తూ... ఘనంగా సన్మానించి తన స్నేహబంధాన్ని చాటుకున్నారు. పిఠాపురం ఆర్.ఆర్.బి.హెచ్.ఆర్ గవర్నమెంట్ హై స్కూల్లో ఉపాధ్యాయులుగా పని చేసి ఈ మధ్య జరిగిన బదిలీలలో శ్రీ బాదం మాధవరావు గవర్నమెంట్ బాలికోన్నత పాఠశాల, జగ్గయ్య చెరువు, పిఠాపురం కు బదిలీ అయిన రాగం పాదాలు మాస్టారుకి గత నెల 5 సెప్టెంబర్ 2025న జిల్లా కలెక్టర్ గారి చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్నారు. ఈ ఆనంద సమ యాన్ని పంచుకుంటూ అవార్డు గ్రహీత రాగం పాదాలు మాస్టారుకి వారి మిత్రులు, చిన్ననాటి స్నేహితులు కొందరు కలిసి నిన్న రాత్రి అనగా అక్టోబర్ 5వ తేదీ ఆదివారం ప్రపంచ ఉపాధ్యాయ దినోత్స వం సందర్భంగా... ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత రాగం పాదాలు మాస్టారు దంపతులను వారి కుటుంబ సభ్యుల సమక్షంలో సత్కరించారు. ఇలా సన్మానించడం ద్వారా స్నేహితులుగా వారి ఆత్మీ యత చాటుకున్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో... కొల్లపు రాజు (చిన్నారి), మారెళ్ళ సోమరాజు, నేకూరి ప్రసాద్, చీకట్ల శ్రీనివాస రావు, చీకట్ల అబ్బాయి, సీకోలు రఘుయేలు, విమల మరియు కుటుంబ సభ్యులు అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేసారు.

# ఆధునిక సాంకేతికత అందిపుచ్చుకోవాలి







**- సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ సేవలు ఆదర్శనీయం**
**- బైక్ రిపేర్ ఉచిత శిక్షణ ప్రారంభించిన మంత్రి సుభాష్**

**రామచంద్రపురం / ద్రాక్షారామ, మేజర్ న్యూస్ :** మారుతున్న ఆధునిక కాలానికి అనుగుణంగా ద్విచక్ర వాహన మెకానిక్‌లు వృత్తి నైపుణ్య మెలకువలు పెంపొందించుకోవాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 78 మంది ద్విచక్ర వాహన మెకానిక్‌లకు నెల రోజులపాటు ద్రాక్షారామంలో ఇవ్వనున్న బిఎస&6, బిఎస్7 బైక్ రిపేర్ ఉచిత శిక్షణ కార్యక్రమంలో మంత్రి సుభాష్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నేటి ఆధునిక టెక్నాలజీకు అనుగుణంగా, నైపుణ్యాన్ని అందిపుచ్చుకుని పోటీ పడాల్సిన పరిస్థితి ఉందన్నారు. శిక్షణ పూర్తి చేసుకున్న మెకానిక్‌లకు ముద్ర రుణాలు ఇచ్చి ఆదుకునేందుకు, బ్యాంకు అధికారులతో మాట్లాడి కృషి చేస్తానన్నారు. మెకానిక్‌ల అభ్యర్థన మేరకు మెకానిక్‌ల అసోసియేషన్ భవనానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం కూడా స్కిల్ డెవలప్మెంట్ రంగాన్ని ప్రోత్సహిస్తూ, యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తుందన్నారు. స్వర్ణాంధ్ర సృష్టికర్త, సీఎం చంద్రబాబు నాయుడు ఆశయ సాధనకు, నిరుద్యోగ నిర్మూలనకు సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ విశేష కృషి చేస్తుందని ప్రశంసించారు. ముఖ్యంగా రామచంద్రపురం నియోజవర్గంలో యువతి యువకుల కోసం ఇప్పటికే పలు వృత్తి నైపుణ్య శిక్షణలు ఇచ్చి వారి ఉపాధికి ఊతం ఇస్తున్నారని ఉదహరించారు. 125 మంది నిరుపేద విద్యార్థులను దత్తత తీసుకుని చదివిస్తున్నారన్నారు. మహిళలకు ఆర్థిక స్వావలంబన దిశగా ఉచిత కుట్టు మిషన్ల శిక్షణ, బ్యూటీషియన్ కోర్సు, జ్యూట్ బ్యాగ్ తయారీ, ఎంబ్రాయిడరీ శిక్షణ, గృహ ఉపకరణాల తయారీ, మగ్గం వర్క్ తదితర శిక్షణలు అందించటం ద్వారా స్త్రీల ఆర్థిక తోడ్పాటుకు ఊతం ఇస్తున్నారన్నారు. సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ సీఎం చంద్రబాబు పిలుపుమేరకు, మంత్రి సుభాష్ ఆశయాలకు అనుగుణంగా ఫౌండేషన్ ద్వారా సామాజిక సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామన్నారు. సంపూర్ణంగా శిక్షణ పూర్తి చేసుకున్న 78మంది మెకానిక్‌లకు సర్టిఫికెట్లతోపాటు, అధునాతన టూల్ కిట్లు ఉచితంగా అందజేస్తామన్నారు. పర్యావరణాన్ని కాపాడుతూకాలుష్యం లేకుండా మెకానిక్‌లు పంచభూతాలను కాపాడాలని పిలుపునిచ్చారు.

బైక్ రిపేర్ శిక్షణ నిపుణులు శివ గణేష్ మాట్లాడుతూ మెకానిక్‌లకు ఓబీడీ2స్కానింగ్ ఉపయోగపడుతుం దన్నారు. కొత్త బిఎస్6 వాహనాలలో సమస్యలను గుర్తించడానికి, డేటాను చదవడానికి ఓబీడీ 2 స్కానర్లు ఉపయోగపడతాయని, సెన్సార్లు, ఈసీఎం (ఇంజన్ కంట్రోల్ మాడ్యూల్ ) బిఎస్6 వాహనాలలో ఉండే వివిధ సెన్సార్ల పనితీరు, వాటిని ఎలాసరి చేయాలో శిక్షణ ఇస్తామన్నారు. అధునాతన ఇంజన్ టెక్నాలజీ, సెన్సార్లు, ఉద్గార నియంత్రణ వ్యవస్థలు పై అవగాహన ఉండాలన్నారు. ద్రాక్షారామంసర్పంచికొత్తపల్లి అరుణ, కూటమి పార్టీ నాయకులు కొత్తపల్లి శ్రీనుబాబు,బలుసు శివప్రసాద్, పెంకే సాంబశివరావు, కోట తాతబ్బాయి, పలివెల ప్రకాష్, తిరుమలరావు, మెకానిక్ యూనియన్ నాయకులు పిల్లా మురళీకృష్ణ, పలువురు కూటమి నాయకులు, మెకానిక్‌లు తదితరులు పాల్గొన్నారు.

# భక్తుల వల్ల జరిగే అపరాద నివృత్తికే పవిత్రోత్సవాలు

**- వెంకన్న ఆలయ ఈవో మీసాల రాధాకృష్ణ**



**పెరవలి, మేజర్ న్యూస్ :** భక్తుల వల్ల జరిగే అపరాద నివృత్తికే పవిత్రోత్సవాలు నిర్వహిస్తామని ఇది ఏటా జరిగే ప్రత్యేక కార్యక్రమం అని అన్నవరప్పాడు వెంకన్న ఆలయ ఈవో మీసాల రాధాకృష్ణ అన్నారు. అక్టోబర్ 6 వ తేదీ సోమవారం వెంకన్న ఆలయ కార్యనిర్వహణాధికారి మీసాల రాధాకృష్ణ మేజర్ న్యూస్‌తో మాట్లాడుతూ అన్నవరప్పాడు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో తెలిసి గాని తెలియక గాని మనుషుల వల్ల గాని భక్తుల వల్ల గాని జరిగేటువంటి అపరాధముల నివృత్తి చేయు నిమిత్తం ఈ పవిత్ర ఉత్సవములు నిర్వహిస్తూ ఉంటారు అన్నారు. అటువంటి పవిత్ర ఉత్సవములు మూడు రోజులపాటు నిర్వహిస్తున్నామన్నారు. అక్టోబర్ 5వ తేదీ నుండి 7వ తేదీ వరకు జరిగే ఈ పవిత్రోత్సవాలలో రెండవ రోజు షెడ్యూల్ ప్రకారం కార్యక్రమాలు నిర్వహించాము అన్నారు. ఈ సందర్భంగా మీసాల రాధాకృష్ణ దంపతులు స్వామివారి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. పరిసర గ్రామాల నుండి భారీ సంఖ్యలో భక్తులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

# సీఎం రిలీఫ్ ఫండ్‌తో పేద, మధ్యతరగతి వర్గాలకు ఆర్థిక చేయూత



**- 54 మందికి రూ.28,42,734లు విలువైన చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు**
**- కూటమి అధికారంలోకి వచ్చాక 21 దఫాలుగా రూ. 4.42 కోట్ల చెక్కుల పంపిణీ**

**రావులపాలెం, మేజర్ న్యూస్ :** సీఎం రిలీఫ్ ఫండ్‌తో పేద, మధ్యతరగతి వర్గాలకు చెందిన రోగులకు ఆర్థికంగా చేయూత లభిస్తుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. రావులపాలెం క్యాంప్ కార్యాలయం వద్ద ఆయన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌ల నేతృత్వంలో కూటమి అధికారంలోకి వచ్చాక కొత్తపేట నియోజకవర్గంలో 21 దఫాలుగా రూ. 4.42 కోట్ల చెక్కులను పంపిణీ చేశామన్నారు. వైసీపీ హయాంలో సీఎం రిలీఫ్ ఫండ్ అనేది పేదలకు అందని ద్రాక్షగా ఉండేదన్నారు. తమకు కావలసినవారికి మాత్రమే రిలీఫ్ ఫండ్ అందజేసేవారని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పేదలందరికీ మేలు జరుగుతుందన్నారు. అటు ఎన్టీఆర్ ఆరోగ్య సేవ, ఇటు ఇన్సూరెన్స్ కవర్ కాని రోగులకు సీఎం సహాయనిధి అండగా నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో భాగంగా ఆత్రేయపురం మండలానికి చెందిన 14మందికి రూ.5,31,529లు, రావులపాలెం మండ లానికి చెందిన 12 మందికి రూ.6,95,785లు, కొత్తపేట మండలానికి చెందిన 15 మందికి రూ.83,7,091లు, ఆలమూరు మండలానికి చెందిన 13 మందికి రూ.7,78,329లు మొత్తం 54 మందికి రూ.28,42,734లు విలువైన చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆకుల రామకృష్ణ, గుత్తుల రాంబాబు, పాలూరి సత్యానందం, ఈదాల సత్యనారాయణ మూర్తి, కొప్పిశెట్టి ప్రసాద్,గనిశెట్టివీరేష్, కుసంపూడి రామకృష్ణంరాజు మరియు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వాడపల్లి వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించాలి

**- ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించిన కలెక్టర్ మహేష్ కుమార్**



**ఆత్రేయపురం,మేజర్‌న్యూస్ :** కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీ వెంకటేశ్వరస్వామివారి 13వ వార్షిక బ్రహ్మోత్సవాలు అక్టోబర్ 10 నుండి 18 వరకు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించేందుకు ప్రతిష్టమైన చర్యలుతీసుకోవాలనిఅమలాపురం జిల్లా కలెక్టరేట్‌లో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్, జిల్లా ఎస్పీ రాహుల్ మీనా, కొత్తపేట రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ శ్రీకర్, ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ ముదునూరి వెంకటరాజు,ఎండోమెంట్స్ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్యచక్రధరరావు, కొత్తపేట డీఎస్పీ సుంకర మురళీ మోహన్, ఆత్రేయపురం తహసీల్దార్ రాజేశ్వరరావు, ఆలయ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా 13వ వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తుల రాకపోకలు, భద్రతా బందోబస్తు, పార్కింగ్, తాగునీటి సదుపాయాలు, వైద్య శిబిరాలు మరియు ఇతర అవసరమైన ఏర్పాట్లపై అధికారులు విస్తృతంగా చర్చించారు. స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని అధికారులకు సూచించారు. బ్రహ్మోత్సవాలకు లక్షలాది మంది భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున దానికి తగ్గ ఏర్పాట్లు చెయ్యాలని ఆదేశించారు.


## తగు జాగ్రత్తలు తీసుకుని మందు సామాగ్రి తయారు చేయాలి

**- సీఐ వైఆర్‌కె శ్రీనివాస్**



**గండేపల్లి, మేజర్ న్యూస్ :** అన్ని నిబంధనతో కూడిన పత్రాలతో పాటు తగు జాగ్రత్తలు తీసుకొని మందు తయారీ సామాగ్రి చేయాలని సీఐ వైఆర్కే శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రమైన గండేపల్లి గ్రామ శివారు లో ఉన్న దీపావళి మందులు తయారు చేసే యూనిట్ ని జగ్గంపేట సిఐ తో పాటు ఫైర్ ఎస్సై రత్నరాజు, గండేపల్లి పోలీస్ స్టేషన్ ఎస్ఐ శివ నాగబాబు తదితరులు సోమవారం మందు తయారీకి సంబంధించిన పత్రములు ఉన్నవి లేనివి పరిశీలించారు. అలాగే మందు తయారీలో జరిగే ప్రమాద నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలు పై ఆరా తీసి అలాగే తగు చర్యలు చేపట్టాలని మందు తయారీ యాజమాన్యులకు తెలియజేశారు. జాగ్రత్తలు వహించకుండా దీపావళి మందు సామాగ్రి తయారీ చేసిన యెడల చట్ట ప్రకారం తగు చర్యలు తీసుకుంటామనిహెచ్చరించారు. ఈయన వెంట పోలీసు సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** తమ దయ నందిన జీవితంలో ఆరోగ్యం పట్ల తగిన జాగ్రత్తలు తీసుకుని ఆరోగ్యం పట్ల ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకొని ముందుకు సాగలని వాకర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎండి సైపుల్ల పేర్కొన్నారు స్థానిక జూనియర్ కళాశాల గ్రౌండ్స్‌లో వాకర్స్ అసోసియేషన్ తరపున ప్రత్యేక మెడికల్ క్యాంపు తరపున నిర్వహించారు. ఈ సందర్భంగా సైపుల్ల మాట్లాడుతూ ప్రతిరోజు వ్యాయామం చేయడంతో అనారోగ్యాల పట్ల విముక్తి పొందవచ్చునని అన్నారు. వాకర్స్ అసోసియేషన్ తరపున బీపీ షుగర్ టెస్టులు ఉచితంగా చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ వాకర్స్ అసోసియేషన్ నాయకులు పిట్టా మనిరాజు బుల్లి రాజు లింగం శివ గుండు శంకర్ పాల్గొన్నారు.